సూర్య
దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
శనివారం । 2 । నవంబర్ । 2024 । పేజీలు : 21



## నేటి నుండి కోటగుళ్లలో కార్తీకమాసోత్సవాలు



నవంబర్ 15న కార్తీక దీపోత్సవం

ప్రతిరోజు ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలు

పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి

4 లో

# భారీ వర్షంతో రైతులకు తీరని నష్టం



### చేతికందే దశలో నేల వాలిన వరి పంటలు

### పత్తి మిర్చి పంటలకు కోలుకోలేని దెబ్బ

గణపురం నవంబర్ 01 మేజర్ న్యూస్ సూర్య: గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో వరి రైతులకు తీరని నష్టం వాటిల్లింది. మండలంలో ముందుగా నాట్లు వేసిన వరి పంటలు కోత దశకు చేరుకున్న మిగతా 2లో..



## నేడు హనమకొండ జిల్లాకు రాష్ట్ర

# బీసీ కమిషన్ బృందం

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, నవంబర్ 01: రాష్ట్ర బీసీ కమిషన్ బృందం శనివారం హనుమకొండ జిల్లాకు రానుంది. చైర్మన్ జి, నిరంజన్ , సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాల లక్ష్మీ హాజరుకానున్నారు. త్వరలో నిర్వహిం చనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కల్పించాల్సిన రిజర్వేషన్లు, దామాషా వివ రాలపై ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించిన అభిప్రాయ సేకరణ చేపట్టనున్నారు. హనుమకొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించనున్న కార్యక్రమం కోసం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. సలహాలు, సూచనలు అందించేం దుకు ఉద్యోగులతో కూడిన ప్రత్యేక హెల్ప్ డెస్క్, అభిప్రాయాలు తెలిపేందుకు వచ్చే వారి వివరాల నమోదు కోసం ఉద్యోగులను ఏర్పాటు మిగతా 2లో..

- ఉమ్మడి జిల్లా నుండి హాజరు కానున్న కలెక్టర్లు, బీసీ సంఘాలు
- హనుమకొండ కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన అధికారులు
- బీసీ కమిషన్ బృందం రాకకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి
- హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య

## ఫోన్ పోతే సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయండి

### పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



6 లో

## వెలుగులు విరజిమ్మే...

# అంబరాన్నంటిన దీపావళి సంబురాలు

కోట్లకు పైగా టపాసుల విక్రయాలు



2 లో



# భారీ వర్షంతో రైతులకు తీరని నష్టం

మొదటి పేజీ తరువాయి..

సమయంలో భారీ వర్షాలు ఈదురు గాలులతో వరి పంట పూర్తిగా నేల వాలింది. అదేవిధంగా మిర్చి పత్తి పంటలకు భారీ నష్టం వాటిల్లింది. పత్తి పంటలు మొదటి విడత ఏరుతున్న సమయంలోనే వర్షాలు పడడం రైతుల పాలిట శాపంగా మారింది. మిర్చి పంటల్లో ఇసుక మేటలు పెట్టి చెట్లు నేలవాలాయి గత వ్యవసాయ సీజన్ లో కూడా వరికోతల సమయంలో భారీ వర్షాలు పడి రైతులకు తీరని నష్టం జరిగింది. ప్రస్తుత సీజన్ కూడా వాతావరణం రైతులకు అనుకూలంగా లేక నష్టాలు చవిచూడాల్సిన పరిస్థితి కనిపిస్తుంది.

# వెలుగులు విరజిమ్మే అంబరాన్నంటిన దీపావళి సంబురాలు

మొదటి పేజీ తరువాయి..

సూర్యబ్యూరో ఉమ్మడి వరంగల్, నవంబర్ 1: ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దీపావళి సంబరాలు అంబరాన్నంటాయి. ఇళ్లు, దుకాణాల్లో లక్ష్మీ పూజలు నిర్వహించారు. వ్యాపారులు కొత్త ఖాతాలు తెరిచారు. కొత్త అల్లుళ్ల సందడి కనిపించింది. చీకిటి కాగానే దివ్వెల వెలుగులు విరజిమ్మాయి. చిన్నా పెద్ద తేడా లేకుండా టపాసులు పేల్చి సంబరాల్లో మనిగారు.

### వెలుగులు విరజిమ్మే

మహిళలు ఇళ్లు, ఆలయాలను దీపాలతో అలంకరించారు. పల్లె, పట్టణం తేడా లేకుండా రాత్రి వేళలో టపాసుల శబ్దం మార్మోగింది. చిన్నా పెద్ద తారత మ్యం లేకుం డా వేడుకల్లో పాల్గొన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా టపాసుల దుకాణాలు ఏర్పాటు చేశారు. కోట్లలలో విక్రయాలు జరిగినట్లు తెలుస్తోంది. అంత జీరో దందా తెల్ల పేపర్ల మీద టపాసు దుకాణల యాజమానులు విక్రయాలు నిర్వహించారు. పూలు, మిఠాయి షాపుల్లో సందడి కనిపించింది. పండుగ సందర్భంగా గురువారం లక్ష్మీ దేవికి పూజలు చేశారు. శుక్రవారం నోములు చేసుకున్నారు. గేదెలు, ఆవులకు రైతులు పూజలు చేసి నైవద్యం సమర్పించారు.

# ధర్మసమాజ్ మొదటి ప్లీనరీని విజయవంతం చేయాలి



చెన్నారావుపేట నవంబర్ 1 (సూర్య మేజర్ న్యూస్): మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ మొదటి ప్లీనరీ మహా సమ్మేళనం కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. నవంబర్ 03 తేదీన ఆదిభట్ల హైదరాబాద్ లో జరగనున్న ధర్మ సమాజ్ పార్టీ మొదటి ప్లీనరీకి నాయకులు ,కార్యకర్తలు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మండల అధ్యక్షులు అలువాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు మంతెన బాబు, పసునూరి సామెల్, కేశపాక వంశీ, సుంకరి రాజు, బొమ్మ కంటి సందీప్, పందిర్ల రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు హనుమకొండ జిల్లాకు రాష్ట్ర బీసీ కమిషన్ బృందం

మొదటి పేజీ తరువాయి..

చేసినట్లు అధికారులు తెలిపారు. రిజిస్ట్రేషన్ నమోదు కేంద్రం ఏర్పాటు చేశారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉమ్మడి జిల్లా కు చెందిన రాజకీయ పార్టీలు, బీసీ సంఘాల ప్రతి నిధుల నుంచి అభిప్రా యాలు స్వీకరించనున్నందున ఆయా జిల్లాల కలెక్టర్లతో పాటు బీసీ సం క్షేమాధికారులు హాజరు కానున్నారు. 4.30 గంటలకు మీడియా సమా వే శంలో వివరాలు వెల్లడించ నున్నారు. అసక్తి గల వారు రాత పూర్వక సమా చారం, అభ్యర్థనలను నేరుగా కమిషన్‌కు అందించవచ్చని అధికారులుతెలిపారు.

### బీసీ కమిషన్ బృందం రాకకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి: కలెక్టర్ ప్రావిణ్య

బీసీ కమిషన్ బృందం రాకకు సంబంధించి ఏర్పాట్లను పూర్తి చేసినట్లు కలెక్టర్ పి. ప్రావిణ్య తెలిపారు. బీసీ కమిషన్ బృందం రాష్ట్ర వ్యాప్త ప్రజాభిప్రాయ సేకరణకు చేపట్టిన పర్యటనలో భాగంగా శనివారం హనుమకొండ జిల్లా కు వస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

స్థానిక సంస్థల రిజర్వేషన్లకు సంబంధించి దామాషా ప్రకారం ప్రజాభిప్రాయ సేకరణ కోసం బీసీ కమిషన్ చైర్మన్ తో పాటు సభ్యులు వస్తున్నట్లు పేర్కొన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, కుల సంఘాల ప్రతినిధుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తారని కలెక్టర్ పి. ప్రావిణ్య తెలిపారు.



# కేంద్రమంత్రి బండికి శుభాకాంక్షలు తెలిపిన రాంబాబు

గీసుగొండ నవంబర్1మేజర్ న్యూస్ (సూర్య) కేంద్రహోం సహాయక శాఖ మంత్రి వర్యులు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కు బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ గట్టికోప్పుల రాంబాబు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా దీపావళి వేడుకలు



చెన్నారావుపేట నవంబర్ 1 (సూర్య మేజర్ న్యూస్): దీపావళి పర్వదిన వేడుకలను మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. గురువారం రాత్రి మండలంలోని 30 గ్రామాలలోని చిన్నారులు, యువతీ, యువకులు, పెద్దలు టపాసులను కాల్చుతూ సంబరాలు నిర్వహించారు. నోములు ఉన్నవారు లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి కేదారేశ్వరునికి నోములను నోచుకున్నారు. అలాగే ఇళ్ళ ముంగిట దీపాలను వెలిగించారు. దీంతో గ్రామాలలో దీపావళి సందడి వాతావరణం కనిపించింది.

# జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా సాంబశివరావు



వరంగల్ ప్రతినిధి నవంబర్1మేజర్ న్యూస్(సూర్య): వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ సాంబశివరావు గురువారం భాద్యతలు స్వీకరించారు.ఇంతకు ముందు ఇక్కడ పని చేసిన డాక్టర్ వెంకటరమణ బదిలీ పై కరీంనగర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా వెళ్లగా వరంగల్ జిల్లా సాంబశివరావు ను ప్రభుత్వం అధికారికంగా నియమించారు.ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ జిల్లాను ఆరోగ్య పరంగా అందరి సహకారంతో సమన్వయ పరుచుకుంటు ప్రజలకు మంచి సేవలు అందిస్తూ ముందుకు వెళ్లే ప్రయత్నం చేద్దామని తెలిపారు.

# బీఆర్ఎస్ యువజన నాయకుడు కాముని నరసింహాస్వామికి మాతృవియోగం

### నివాళులర్పించిన మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి




దేవరుప్పుల నవంబర్ 01 (మేజర్ న్యూస్ సూర్య): దేవరుప్పుల మండలంలోని చిన్నమడూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల యువజన నాయకులు కాముని నరసింహా స్వామి మాతృమూర్తి కాముని లలిత ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ పరమదించగా శుక్రవారం మండల పార్టీ ముఖ్య నాయకులతో కలిసి వారి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి. ఈ కార్యక్రమంలో మండల పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ లు మలిపెద్ది శ్రీనివాస్ రెడ్డి ఏఎంసీ మాజీ డైరెక్టర్ కుతాటి నర్సింహులు మహమ్మద్ ఖాసీం నోముల వీరన్న మెడ సోమనర్సయ్య మైదం జోగేశ్వర్ తాటిపెల్లి మహేష్ మేకపోతుల రవి ఇరసరపు ఆగేష్ రచ్చ ఎల్లప్ప గోపాలదాస్ మల్లేష్ చెంచు మల్లారెడ్డి సతీష్ రవి జనగామ సంతోష్ గుండె రమేష్ దాసగోని భారత్ బిట్ల ఉమేష్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమాధుల తోటని శుభ్రం చేయించిన కార్పొరేటర్



గీసుగొండ నవంబర్1 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ మహానగర పాలక సంస్థ16వ డివిజన్ పరిధి ధర్మారంలోని సమాధుల పండుగ సందర్భంగా సమాధుల తోట(గ్రేవ్ యార్డ్)లో పారిశ్యుద్ధ పనులను స్థానిక కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,జవాన్లు రాజేష్, విష్ణు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐటియుసి 105వ జయంతి వేడుకలు



రేగొండ, అక్టోబర్ 31(మేజర్ న్యూస్ సూర్య): మండలంలో కేంద్రంలో ఏ ఐ టి యు సి 105వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల సి పి ఐ కార్యదర్శులు పెంట రవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జయశంకర్ జిల్లా ఏ ఐ టి యు సి గౌరవ అధ్యక్షులు శాంతి కుమార్ జెండా ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఏఐటీయూసీ కార్మికుల పక్షాన అనేక పోరాటాలు చేసి కార్మికుల కోసం హక్కులు సాధించిన సంఘం ఏఐటియుసి ఏఐటియుసి 1920 అక్టోబర్ 31న ఆవిర్భవించిందని ఇది స్వాతంత్రం పూర్వమే ఏర్పడిన కార్మిక సంఘమని ఈ సందర్భంగా వారన్నారు.ఈ కార్యక్రమంలో చిగురు మామిడి మోహన్ పెద్దపల్లి రమేష్ కుడారి భవాని మడికొండ రాజమల్లు చెక్క కుమారస్వామి సాదు సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

# గణపురంలో రెండిళ్లలో చోరీ

### ఇంట్లో సామాగ్రిని చిందరవందర చేసిన దుండగులు

### తాళం వేసి ఉన్న ఇల్లే లక్ష్యంగా దొంగతనం

### రంగంలోకి దిగిన క్లూస్ టీం

### ఘటన స్థలాన్ని సందర్శించిన డిఎస్పి, సిఐలు

గణపురం నవంబర్ 01 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రంలో గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత చోరీ జరిగింది. ఐ బి అతిథి గృహం నుండి మండల్ రోడ్డుకు వెళ్లే రహదారి సమీపంలోని షేక్ చోటె మియా, షేక్ సలీం ఇళ్లల్లో చోరీ జరిగింది. ఈ రెండు కుటుంబాలకు సంబంధించిన అందరూ బ్రతుకుతెరువు కోసం ఆంధ్రప్రదేశ్ లోని రాజమండ్రి కి వెళ్లారు. ఈ క్రమంలో రెండు ఇండ్ల తాళాలు పగలగొట్టి దొంగలు ఇంట్లోకి ప్రవేశించి ఇంట్లోని బీరువాలను కూడా పగలగొట్టారు సామాగ్రిని చిందరవందర చేశారు. దొంగతనం జరిగిన విషయాన్ని తెలుసుకున్న భూపాలపల్లి డిఎస్పి అవిరినేని సంపత్ రావు చిట్యాల సిఐ డి మల్లేష్ గణపురం ఎస్ఐ రేఖ అశోక్ లు దొంగతనం జరిగిన ఇండ్లను సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. క్లూస్ టీంని రంగంలోకి దించి నాలుగు గంటల పాటు వేలిముద్రలు సేకరించారు.



దొంగతనం జరిగిన ఇరు కుటుంబాలకు సంబంధించిన వ్యక్తులు వస్తే గాని ఇంట్లో జరిగిన దొంగతనం పై పూర్తి సమాచారం తెలిసే అవకాశం ఉంది. మండల కేంద్రంలో జరిగిన దొంగతనాన్ని సవాల్ గా తీసుకున్న పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.






# ఏకశిల పాఠశాల నందు ఘనంగా దీపావళి పండుగ వేడుక

అయినవోలు మేజర్ న్యూస్ సూర్య అక్టోబర్( 31 )హనుమకొండ జిల్లా అయినవోలు మండల కేంద్రంలోని వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై ఉన్న ఏకశిలా ఈ టెక్నో పాఠశాల నందు దీపావళి పండుగ పురస్కరించుకొని పాఠశాలలో విద్యార్థులచే ఘనంగా దీపావళి పండుగ వేడుక నిర్వహించారు, ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు చాలా ఇష్టమైన పండుగ ఈ దీపావళి అమావాస్య సందర్భంగా చీకట్లను తరిమికొట్టి వెలుగులు జీవితంలో ప్రవేశించాలని భగవంతుడు శ్రీ కేదారేశ్వరుని భక్తిశ్రద్ధలతో వ్రతమాచరించే గొప్ప పండుగని పూర్వ కాలంలో నరకుడు అనే రాక్షసుల్ని శ్రీకృష్ణుడు ఎలా నైతే సంహరించాడు ఆ సంహరించిన తీరును విద్యార్థులకు ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి ఆదేశానుసారం ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులకు వివరించి, ఇది కుల మతాలకు అతీతంగా సహృదయంతో జరుపుకునే పండుగని ప్రకృతిని కాలుష్యం కాకుండా కాపాడి భావితరాలకు అందించాలని సోదర భావంతో అందరూ కలిసిమెలిసి ఆనందంగా జీవించాలని ప్రబోధించి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు .అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఎండి బాబా మాస్టారు మాట్లాడుతూ సుమారు







రెండువేల విద్యార్థులచే కాలుష్యానికి కారణమయ్యే బాణాసంచ కాల్చమని మట్టి దీవెనలు వెలిగించి పర్యావరణ సమతుల్యతని కాపాడుతామని శాస్త్రీయ పద్ధతుల్ని పాటిస్తామని ప్రమాణం చేయించారు తర్వాత పాఠశాల విద్యార్థులు భారతీయ సంస్కృతి ని ప్రతిబించేలా సాంప్రదాయ దుస్తులతో మట్టి దీపాంతలను వెలిగించి పాటలు నృత్యాలతో సాంస్కృతిక సంబరాలు చేసి అనంతరం స్వీట్స్ పంచి పరస్పరం పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు ఎండి బాబా మాస్టారు, ఉప ప్రధాన ఉపాధ్యాయులు కూనూరు రవికిరణ్, స్టాఫ్ ఇన్చార్జిలు ఉపాధ్యాయులు అరుణ్ కుమార్ ,రాకేష్, రాజు, నర్సయ్య అనిత, యల్లేశ్వరి, శ్రావ్యా, తోపాటు పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు







# నేటి నుండి కోటగుళ్లలో కార్తీకమాసోత్సవాలు

### నవంబర్ 15న కార్తీక దీపోత్సవం

### ప్రతిరోజు ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలు

### పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి

గణపురం నవంబర్ 01 మేజర్ న్యూస్ సూర్య:కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శనివారం నవంబర్ 2వ తేదీ నేటి నుండి కార్తీక మాస ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. నవంబర్ 2 నుండి డిసెంబర్ 1వ తేదీ వరకు నెల రోజులపాటు ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అదేవిధంగా నెల రోజుల కార్యక్రమాల్లో భాగంగా కార్తీక వనభోజనాలు గోమాతలకు పూజలు సత్యనారాయణ వ్రతాలతో పాటు నవంబర్ 15న కార్తీకదీపం కార్యక్రమం కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. దీపోత్సవం సందర్భంగా సుమారు 10వేల మట్టి ప్రమిదలతో ఆలయాన్ని అలంకరించనున్నారు. కార్తీక మాసం సందర్భంగా ప్రతి సోమ శుక్రవారంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించనున్నారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొనే భక్తులు దీపోత్సవానికి నూనెను అందించేవారు ఆలయ నిర్వాహకులు నాగపూరి శ్రీనివాస్ గౌడ్ ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ల సెల్ నెంబర్ లు 9949749675, 9100512458 సంప్రదించాలన్నారు. దీపోత్సవానికి నూనెను అందించే భక్తుల నామ గోత్రాలపై ప్రతిరోజూ సాయంత్రం పూజ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పరిరక్షణ కమిటీ తెలిపింది.



## ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన ఎమ్మెల్యే

వేలేరు నవంబర్ 01సూర్య న్యూస్: రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. వేలేరు మండల కేంద్రంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో, ధాన్యం కొనుగోలు కేంద్రలను శాసనసభ్యులు కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని అన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు. ధాన్యం ఏ గ్రేడ్ 2,320, బీ గ్రేడ్ 2,300, సన్నరకానికి అదనంగా 500 బోనస్ చెల్లిస్తామన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులకు 2 లక్షలు ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కుతోందన్నారు. గత ప్రభుత్వాలు ప్రభుత్వపరంగా రావాల్సిన సబ్సిడీలను అందించలేదని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 7 లక్షల కోట్లు అప్పు చేసి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దివాలా తీయించిందన్నారు. ఓ వైపు బీఆర్ఎస్ చేసిన అప్పులకు వడ్డీలు కడుతూనే, మరో వైపు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారని స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే 23 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల రుణమాఫీ చేసిందన్నారు. డిసెంబర్ లో 31 వేల కోట్ల పంట రుణాలు మాఫీ చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారన్నారు. రైతులు కూడా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకోవాలని కోరారు. 2 లక్షల పైన పంట రుణాలు తీసుకున్న వారికి, రెండు లక్షల వరకు రుణ మాఫీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, దానికి కావలసిన మార్గదర్శకాలు కూడా ప్రభుత్వం త్వరలో విడుదల చేస్తుందన్నారు.



కడియం శ్రీహరి మర్క్ కనిపించే విధంగా నియోజకవర్గన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తాన్నన్నారు. ఈ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, వైస్ చైర్మన్ యాద కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తి సంపత్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ గుజ్జుల రాంగోపాల్ రెడ్డి, కూడా మాజీ డైరెక్టర్ బిల్లా యాదగిరి, మాజీ జడ్పిటిసి కీర్తి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ బొజ్జ రవీందర్ యాదవ్, తహసిల్దార్ హెచ్ కోమి, పిఎసిఎస్ సీఈఓ రాజిరెడ్డి, వేలేరు ఏ ఈ ఓ రాజశేఖర్, నాయకులు గోదల రాజిరెడ్డి, సద్దాం హుస్సేన్, లక్ష్మణ్ నాయక్, వివిధ గ్రామాల సర్పంచులు, పిఎసిఎస్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఓసి త్రీ నుండి భారీగా వరద నీరు నీట మునిగిన పంటలు

### పంట పొలాల్లో ఇసుకమేటలు

### అధికారులను కలిసిన బాధిత రైతులు... ఆదుకోవాలని విజ్ఞప్తి

గణపురం నవంబర్ 01 మేజర్ న్యూస్ సూర్య: గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ఓసి త్రీ నుండి వచ్చిన వరద నీరు సమీపంలోని పంట పొలాల్లో నుండి ప్రవహించడంతో మినుము పెసరు మిర్చి పంటలకు నష్టం వాటిల్లింది. భారీ వర్షంతో డంపింగ్ యార్డ్ నుండి ప్రవహించిన నీరు నేరుగా కోతకు గురై పంట పొలాల వైపు రావడంతో పలుచోట్ల పూతకు గురై పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. దీంతో బాధిత రైతులు గొర్రె రవి గొర్రె నాగరాజు ఈడబోయిన సంతోష్ ఈడ పోయిన రవి కొడారి ధనుంజయ్ లు శుక్రవారం కలెక్టర్ సింగరేణి జిఎం ఆర్డిఓ కార్యాలయాల్లో నష్టపరిహారం చెల్లించాలని వినతిపత్రం సమర్పించారు.



## భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

### కందికొండ జాతర ఏర్పాట్లను పరిశీలించిన

### అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో

కురవి నవంబర్ 1, మేజర్ న్యూస్ (సూర్య): కురవి మండలం, కందికొండ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి, (వెంకటేశ్వర స్వామి) జాతర ఏర్పాట్లను శుక్రవారం సంబంధిత అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పొ పరిశీలించారు, ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కార్తీక మాసం సందర్భంగా కురవి మండలం కందికొండ గ్రామంలో జరుగు జాతరను ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజలకు సౌకర్యవంతంగా జాతర నిర్వహించేందుకు, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్యశాఖ, రెవెన్యూ, తదితర అన్ని విభాగాల సిబ్బంది పని చేయాలని సూచించారు.ఆయన వెంట సంభందిత శాఖాధికారులతో పాటుకురవి తహసిల్దార్ సునీల్ రెడ్డి, ఎంపిడిఓ వీరబాబు వివిధ విభాగాల సిబ్బంది ఉన్నారు.







# సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

కాజీపేట, హసన్పర్తి, నవంబర్ 01 ,మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే( సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)ను పకడ్బందీగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఎన్యుమరేటర్లను ఆదేశించారు. శుక్ర వారం హనుమకొండ జిల్లా కాజీపేట మండల పరిధిలోని చైతన్యపురి కాలనీ, హసన్ పర్తి మండలం జయగిరి గ్రామంలో కొనసాగుతున్న సామాజిక ఆర్థిక విద్యా, ఉపాధి రాజకీయ, కుల సర్వేను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే కొనసాగుతున్న విధానాన్ని కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే గురించిన వివరాలను అధికారులతో పాటు ఎన్యు మరేటర్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సర్వే ఏ విధంగా చేపడుతున్నారని అధికారులను ఎన్యుమరేటర్లను అడిగి తెలుసు కున్నారు. సర్వే అనంతరం ఇంటికి అతికిస్తున్న స్టిక్కర్ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ప్రతి ఇంటిని సర్వే చేయాలని అధికారులను ఎన్యుమా రేటర్లను ఆదేశించారు. ఎన్యుమరేషన్ బ్లాక్ ప్రకారం సర్వే నిర్వహించాలన్నారు. మాస్టర్ మ్యాపు ప్రకారం ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ప్రతి ఇంటికి సంబంధించిన అన్ని వివరాలను ఎన్యుమరేటర్లు నమోదు చేయాలన్నారు. ఎన్యుమరేషన్ బ్లాక్ లలో ఎన్నెన్ని ఇండ్లు ఉన్నాయో సరిగా చూసుకోవాల



న్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సర్వేలో అన్ని వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, తహసిల్దార్ బావ్ సింగ్, హసన్ పర్తి తహసీల్దార్ చల్లా ప్రసాద్, ఎంపీడీవో ప్రవీణ్, ఇతర అధికారులతో పాటు ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

# సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ అర్బన్, నవంబర్ 01 ,మేజర్ న్యూస్ (సూర్య): సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులకు సూచించారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలో చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వే ను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సందర్శించి పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు తో కలిసి కలెక్టర్ జనగామ మున్సిపల్ లోని21, 22, 25 వార్డుల్లో పర్యటించి సర్వే తీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమా న్ని పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ప్రొఫార్మాను క్షుణ్ణంగా చదివి ఎలాంటి తప్పులు లేకుండా వివరాలను పొందుపరచాలని సూచించా రు. ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకొని ఇచ్చిన ఫారాల్లో సమాచారాన్ని నమోదు చేయాలన్నారు . ప్రతి ఇంటిని తప్పని.సరిగా సందర్శించి వివరాలను సేకరించాలని తెలిపారు.మ్యాప్ ఆధారంగా సర్వే చేపట్టాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట మున్సిపల్ అధికారులు, సూపర్ వైజర్ లు, ఎన్యుమరేటర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర పథకాలతో చేపట్టిన అభివృద్ధి పనుల

# సమగ్ర వివరాలను పర్యవేక్షణ బృందం అధికారులకు అందించాలి

జనగామ అర్బన్, నవంబర్ 01, మేజర్ న్యూస్ (సూర్య): జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాల పని తీరును పర్యవేక్షణ బృందం సందర్శించి పరిశీలిస్తున్నం దున సంబంధిత అధికారులు సమగ్ర వివరాలను అందించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అభివృద్ధి పరిశీలించేందుకు కేరళ రాష్ట్రం తిరువ నంతపురం లోని డైరెక్టర్, సెంటర్ ఫర్ రూరల్ మేనేజ్మెంట్,అండ్ డెవలప్మెంట్, నుండి వచ్చిన జాతీయ స్థాయి మోనిటరింగ్ బృంద సభ్యులు జుబేద్ కివీస్, జన్సి లారెన్స్ జిల్లాలోని సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశమ య్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ స్థాయి పర్యవేక్షణ బృందం 2024, నవంబర్ 1వ తేదీ నుండి 8 వ తేదీ వరకు జిల్లాలో పర్యటించి సుమారు 12 కేంద్ర అభివృద్ధి పథకాల పనితీరును పరిశీలించనున్నట్లు తెలి పారు. తెలంగాణ రాష్ట్రంలోని జనగామ జిల్లాలో చేపడుతున్న గ్రామీణ అభి వృద్ధి కార్యక్రమాలను నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని సెంటర్ ఫర్ రూరల్ మేనేజ్మెంట్ అండ్ డెవలప్మెంట్ తిరువనంతపురం, కేరళ డైరెక్టర్ ను ఆదేశించి ఉన్నారని, అందుకు గాను కేంద్ర బృందం జిల్లాలో పర్యటించ నున్న





దన్నారు. జిల్లాలో 4 మండలాలైన జనగామ, దేవరుప్పుల, స్టేషన్ ఘన్పూర్, కొడకండ్ల మండలాలలో ఒక్కొక్క మండలంలో ఐదు గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందని, 20 గ్రామ పంచాయతీ లలో 10 గ్రామపంచాయతీ లను తప్పక సందర్శించనున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, దీన దయాళ్ అంత్యోదయ యోజన, ఆసరా పెన్షన్లు, ప్రధానమంత్రి కృషి సంచాయి యోజన పథకం కింద వాటర్ షెడ్లు, చెక్ డ్యాములు, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద పంచాయతీరాజ్ శాఖ రహదారులు, డిజిటల్ ల్యాండ్ రికార్డ్స్ మోడరైజేషన్ క్రింద చేపట్టిన అభివృద్ధి పథకాలను పర్యవేక్షిస్తున్నందున సంబంధిత అధికారులు పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉండాలన్నారు. క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణలో చేపడుతున్నందున సహకరించాలన్నారు. సమావేశంలో జడ్పి డిప్యూటీ సి.ఈ.ఓ. సరిత, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వసంత, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారులు శ్రీనివాస్, చంద్రశేఖర్, పంచా యతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పై ప్రజాభిప్రాయ సేకరణ

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ప్రతినిధి నవంబర్1 మేజర్ న్యూస్(సూర్య): తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ , సభ్యులు నవంబర్ 2వ తేదీన (శనివారం) హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అన్ని వర్గాల ప్రజల సమగ్ర సమాచార సేకరణపై ప్రజాభిప్రాయ సేకరణ జరుపనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడోక ప్రకటనలో తెలిపారు.వరంగల్ జిల్లాలోని అన్ని కులాలకు సంబంధించిన ఆసక్తి కలిగిన ప్రతినిధులు వారి వారి కులాలలో ఉన్న సమస్యలు రాజకీయపరమైన, సామా జికపరమైన, ఆర్థికపరమైన అభ్యర్థనలు,సలహాలు, ఆక్షేపణలను,తమ అభిప్రాయాలను, విజ్ఞప్తులను కమిషన్ చైర్మన్ లేదా సభ్య కార్యదర్శి పేరిట బహిరంగ విచారణ రోజున 6 సెట్ల కాపీలతో 20/- రూపాయలు నాన్ జ్యుడీషియల్ స్టాంపు పేపరు అఫిడవిట్ తో సమర్పించి ప్రత్యక్ష విచారణకు హనుమకొండ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో హాజరు కావలసినదిగా కలెక్టర్



ప్రకటనలో కోరారు.



### నవంబర్ 2న బీసీ కమిషన్

### ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటన, సమావేశం

#### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ సూర్య ప్రతినిధి, నవంబర్1,మేజర్ న్యూస్ (సూర్య): వెనుకబడిన తరగతుల కులాల అభివృద్ధి, సామాజిక రాజకీయ, ఆర్థిక విశ్లేషణ చేసేందుకు రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గారి నేతృత్వంలో నవంబర్ 2వ తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు హనుమకొండ కలెక్టరేట్ లో సమావేశం కానున్నట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ప్రకటనలో తెలిపారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వరంగల్, హనుమకొండ, ములుగు, జయశంకర్ భూపాలపల్లి , మహబూబాబాద్, జనగాం జిల్లాల ప్రజలు బి.సి. కమీషన్ చైర్మన్, బృందం సభ్యులకు తమ తమ అభిప్రాయాలను తెలియజేయాలని సూచించారు.బిసి కమిషన్ సభ్యులు జిల్లాలోని వెనుకబడిన తరగతుల కులాల వారు అనగా ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ , సంచార జాతుల వారి సామాజిక, రాజకీయ, మరియు ఆర్థిక విశ్లేషణ పై ప్రజాబిప్రాయ సేకరణ చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలోని వివిధ సామాజిక వర్గాల వారు, ప్రజా ప్రతినిధులు, ఆసక్తికలవారు తమ అభిప్రాయాలను వ్రాత పూర్వకముగా బి.సి. కమీషన్ బృందం వారికి అందజేయవచ్చును. అభ్యర్ధనతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన పార్మాట్ ను పూరించి (6) సెట్లను హనుమకొండ కలెక్టరేట్ లో బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులకు తమ తమ అభిప్రాయాలను తెలియజేయవచ్చు అని జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రతి పేదింటికి ఇందిరమ్మ ఇండ్లు

### బొంపల్లి వేణుగోపాలరావు



నవంబర్ 1మేజర్ న్యూస్ (సూర్య ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టదలిసిన ఆరు గ్యారంటీల హామీలో భాగంగా పేదవారికి , ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ప్రభుత్వం లబ్ధి చేకూరుస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు బొంపల్లి వేణుగోపాలరావు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేదల సంక్షేమ ప్రభుత్వమని, పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందనీ అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కృషి తో గ్రామాల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా ఇండ్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.

# లింక్ రోడ్ల నిర్మాణమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



దామెర సూర్య(మేజర్ న్యూస్): గురువారం దామెర మండలం సింగరాజుపల్లి గ్రామా ఆర్బి రోడ్ నుండి హరిశ్చంద్రనాయక్ తండావరకుఎస్టి ఎస్డిఎఫ్ నిధుల నుండి 3 కోట్ల 4లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేసిన సందర్భంగా మాట్లాడుతూ, గ్రామ గ్రామాలకు లింకు రోడ్లను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా పాలన ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు.గత పాలకుల నిర్లక్ష్యం వల్ల గ్రామాలు వెనుకపాటుకు గురయ్యాయని గుర్తు చేశారు. అలాంటి గ్రామాలను గుర్తించి ప్రజలకు రోడ్డురవాణా సౌకర్యాలు మెరుగుపరచడం కోసం కృషి చేస్తుందన్నారు. రహదారులు బాగుంటేనే గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తాయని ప్రజలకు ఈసందర్భంగా గుర్తు చేశారు.అనంతరం ల్యాదళ్ళ గ్రామ సమీపంలోని శివాలయమును సందర్శించి,శివాలయాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గుడిపాటి శ్రీధర్ రెడ్డి,దామెర మండల అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డి, దామర మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పొలేపాక శ్రీనివాస్, ఆత్మకూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బీరం సుధాకర్ రెడ్డి,మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కిన్నెర కోటి,ఆత్మకూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దామెర శంకర్, సింగరాజుపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు పోషిని మహేందర్, ఒగ్లాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రాసమల్ల కిరణ్,పసరుగొండ మాజీ ఎంపీటీసీ శనిగరం సుధాకర్, మాజీ సర్పంచులు సధిరం పోశయ్య, జన్ను రాంచందర్, దుబాసి కవిత రాజేందర్,జక్కుల రాణి రవీందర్ పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేసిన కడియం

జఫర్ గడ్, నవంబర్ 1 మేజర్ న్యూస్ సూర్య: ఆనారోగ్యంతో బాధపడుతున్న భాదితులకు సీఎం సహాయ నిధి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. జఫర్గడ్ మండలం తమ్మడపల్లి జి గ్రామానికి చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే కడియం శ్రీహరి గురువారం తన నివాసంలో బాధిత కుటుంబానికి అందజేశారు. కాంగ్రెస్ నాయకులు స్టేషన్ ఘనపూర్ మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ ప్రభాకర్ బాధితులు సమస్యలను ఎమ్మెల్యే కడియం శ్రీ హరి దృష్టికి తీసుకెళ్ళడం ఆయన ప్రత్యేక దృష్టి సారించి బాధిత కుటుంబానికి రెండు లక్షల 25 వేల రూపాయల చెక్కును అందించడంతో కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కడియం. శ్రీహరి కి, మారపల్లి ప్రభాకర్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ నెంబర్ సంపత్,ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి కొంతం.లక్ష్మీనారాయణ, గాదె అంబేదకర్, పులి హరీష్ పాల్గొన్నారు.



## ఫోన్ పోతే సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ లో ఫిర్యాదు చేయండి

### పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

వరంగల్ క్రైమ్, నవంబర్ 1, సూర్య న్యూస్: సెల్ ఫోన్ యజమానులు తమ ఫోన్ పోగొట్టుకుంటే చింతించ వద్దని తక్షణమే సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ లో ఫిర్యాదు చెయ్యాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రజలకు సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సెల్ ఫోన్ యజమానులు పోగొట్టుకున్న సెల్ ఫోన్ల సాధనం కు సంబందించి సిసిఎస్ పోలీసుల ఆధ్వర్యంలో సెల్ ఫోన్ రికవరీ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా పోగొట్టుకున్న సెల్ ఫోన్ల ఆచూకీ కనుగొని పోలీసులు స్వాధీనం చేసుకున్న సెల్ ఫోన్ల ను వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా సెల్ ఫోన్ యజమానులకు అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ దొంగతనం కాని పోగొట్టుకున్న సెల్ ఫోన్ల ఆచూకీ సిసిఎస్ తో పాటు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇప్పటి వరకు 8226 సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ లో ఫిర్యాదు చేయగా ఇందులో 4931సెల్ ఫోన్లను గుర్తించి అందులో ఇప్పటి వరకు 3257 సెల్ ఫోన్ల ను స్వాధీనం చేసుకొని యజమానులకు అందజేయడం జరిగిందని తెలిపారు. గత వారం రోజులుగా సిసిఎస్ పోలీసులు శ్రమించి మరో 55కు పైగా సెల్ ఫోన్ల ను గుర్తించి స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. పోర్టల్ ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందని, ఎవరైన మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న , దొంగిలించబడిన వెంటనే సి.ఇ.ఐ. ఆర్ పోర్టల్ (జ్టిఇట//ీఠీఠీ.ఛ్ఛిజీట.జౌఠి.జీ) నందు బ్లాక్ చేసి, సంబందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో క్రైమ్ ఏసీపీ భోజరాజు, సిసిఎస్ ఇన్స్ స్పెక్టర్లు బాలాజీ వర ప్రసాద్ , రఘుపతి రెడ్డి, ఐటీ కోర్ హెడ్ కానిస్టేబుల్ మాధవరావు, హెడ్ కానిస్టేబుల్ , కానిస్టేబుల్ శ్రీనివాస్ తో పాటు ఐటీ కోర్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

# బాణసంచాలను పంపిణీ చేసిన రోటరీ క్లబ్




నర్సంపేట నవంబర్ 01 మేజర్ న్యూస్ (సూర్య): పట్టణంలోని సంజీవని అనాథాశ్రమం లోని విద్యార్థులకు దీపావళి పండుగ సందర్భంగా శుక్రవారం బాణసంచాను, స్వీట్ బాక్సులను రోటరీ క్లబ్ నిర్వాహకులు అందించారు. దీపావళి పండుగను చిన్నారులు ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని కోరుకుంటూ,ఎవరైనా తమకు తోచిన విధంగా అనాథలకు సహాయం చేయాలని రోటరీ క్లబ్ అధ్యక్షుడు తక్కల్లపల్లి యుగేందర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ బాధ్యులు డాక్టర్ మోహన్ రావు,వినోద, శేఖర్, రంజిత్ ,పవన్, సుమన్, సురేష్, కిరణ్ ,నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# ఎనుమరేషన్ బ్లాక్‌లో ఇళ్ల జాబితా తయారీ పకడ్బందీగా చేపట్టాలి

### ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కరింగ్ వెయ్యాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ఏటూరు నాగారం నవంబర్ 1, మేజర్ న్యూస్ సూర్య: ఎనుమరేషన్ బ్లాక్ లో ఇళ్ల జాబితా తయారీ పకడ్బందీగా చేపట్టాలనీ, ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కరింగ్ వెయ్యాలనీ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.శుక్రవారం నూగురు వెంకటాపురం మండలంలోని బొల్లారం, నూగురు, చొక్కాల గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 6 వ తేదీ నుండి చేపట్టే సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే లో భాగంగా హౌస్ లిస్టింగ్ ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కరింగ్ చేస్తున్న తీరును జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.అనంతరం ఏటూరు నాగారం మండలంలోని ముళ్ళకట్ట గ్రామంలోహౌస్ లిస్టింగ్ ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కరింగ్ చేస్తున్న తీరును జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూజిల్లా లోని ప్రతి ఎనుమరేషన్ బ్లాక్ లో ఒక్క ఇల్లు కూడా వదిలివేయకుండ ఇళ్ల జాబితా తయారీ పకడ్బందీగా చేపట్టాలనీ, ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కరింగ్ వేయాలని





అధికారులను సూచించారు. హౌస్ లిస్టింగ్ చేయు సమయం లో ఇంటి యజమాని పేరు, ఫోన్ నంబర్ నమోదు చేసుకోవాలనితెలిపారు.మండల అభివృద్ధి అధికారులు, మండల తాహసిల్దార్లు, మండల పంచాయతీ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శులతో, ఎనిమిరేటర్స్, సూపర్వైజర్లతో సమన్వయం చేసుకొని ఏ రోజు ఏ గ్రామం నందు, ఏ వార్డు నందు హౌస్ లిస్టింగ్ జరుగుతుందో దానికి సంబంధించిన వివరాలు ప్రజలందరికీ ముందస్తు గా తెలియచేయాలని సూచించారు.శనివారం, ఆదివారం రెండు రోజులు హౌస్ లిస్టింగ్ ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కరింగ్ చేయడం, ప్రతి ఇంటికి సంబంధించిన వివరాలు తీసుకోవడం కొరకు ఎనుమరేటర్స్ ఇంటింటికి రావడం జరుగుతుందనీ, జిల్లా ప్రజలందరూ వారు వారి ఇంటి వద్ద ఉండాలని ఈ యొక్క సర్వేకు సహకరించాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, తదితరులు ఉన్నారు.

# గుడిసెలు వేసుకోవడానికి వేళల్లో డబ్బులు వసూళ్లు

### స్థలం లేదు డబ్బులు లేవని నాయకుల బెదిరింపులు

### డబ్బులు కోల్పోయి మానసికంగా బాధపడుతున్న ప్రజలు

### మామునూరు పోలీసులను ఆశ్రయించిన బాధితులు

### న్యాయం కోసం పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు

వరంగల్ క్రైమ్, నవంబర్ 1 సూర్య న్యూస్: ఉండడానికి ఇల్లు స్థలం లేని పేద ప్రజల మనోభావాలతో కొంతమంది నాయకులు ఇదే అదునుగా భావించి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. ఇదేంటని ప్రశ్నించిన భాధితులపై భౌతిక దాడులకు పాల్పడడానికి సిద్ధ పడుతున్నారు. ఇల్లు లేక ఇంటి స్థలం లేక అప్పు తెచ్చిన డబ్బులు పోయి రోడ్డున పడ్డ ఘటన మామునూర్ పోలీస్ స్టేషన్ పరిధి బెస్తం చెరువు సమీపంలో గుడిసెలు వేసుకున్న కాలనీలో చోటు చేసుకుంది. గుడిసె వేసుకోడానికి స్థలం ఇస్థానని డబ్బులు తీసుకుని స్థలం ఇవ్వకుండా బెదిరిస్తున్నారని శుక్రవారం స్థానిక పోలీసులని అశ్రయించినట్లు సమాచారం. గత రెండు మూడు సంవత్సరాలుగా ఇంటి స్థలం ఇస్తానని చెప్పి వేళల్లో డబ్బులు వసూలు చేశారని స్థలం ఇవ్వకుండా బెదిరిస్తున్నట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. స్థలం ఇచ్చిన వారికి ఇంటి నిర్మాణం కొరకు తనకు సంబంధించిన షాపులో రేకులు పైపులు ఇతర సామాగ్రి తీసుకోవాలని హుకుం జారీ చేసినట్టుగా చెబుతున్నారు. సామాగ్రి కోసం సైతం వేళలో డబ్బులు తీసుకొని సామాగ్రి ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ఇదేంటని అడిగితే బెదిరింపులు పాల్పడుతున్నట్టుగా బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏం చేయాలో అర్థం కాక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టుగా బాదిత కాలనీవాసులు వాపోతున్నారు.



# కుటుంబ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి

దుగ్గొండి నవంబర్ 1( మేజర్ న్యూస్): సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో ఎలాంటి తప్పులు జరగకుండా పారదర్శకంగా నిర్వహించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదా దేవి అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో సమగ్ర కుటుంబ సర్వే చేయుటకు ఎన్యూమ రేటర్స్, సూపర్వైజర్లకు నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని తగు సూచనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సర్వేలో ప్రతి ఎన్యుమరేటర్ 15 కుటుంబాలు ఈనెల 6 నుండి 18 వరకు సర్వే చేసి నివేదికలు అందించాలని తెలిపారు. సర్వే పూర్తి అయిన తర్వాత 22వ తేదీ నుండి 26వ తేదీ వరకు సేకరించిన సమాచారాన్ని ఆన్ లైన్లో చేయవలసి ఉంటుంది అని పేర్కొన్నారు. సర్వే జరుగుతున్న సమయంలో మండల స్థాయి అధికారులు పర్యవేక్షణ చేస్తారని తెలిపారు. ప్రతి ఎన్యూ మ రెటర్కు పదివేల రూపాయలు, సూపర్వైజర్లకు 12,000 రూపాయలు పారితోషకం అందిస్తామని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో జి. రామ్ రెడ్డి,మండల పంచాయతీ అధికారి శ్రీధర్ గౌడ్, ఏఎస్ఓపవన్ కుమార్, సూపరిండెంట్ రవికుమార్,అంగన్వాడి సూపర్ వైజర్ జయ రాణి, పంచాయతీ కార్యర్శులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# జీవనోపాధి కల్పించడానికే మత్స్య కార్మికులకు ఉచిత చేప పిల్లల పంపిణీ

### మత్స్య కార్మికుల సొసైటీ అభివృద్ధికి తన వంతు సహకారం

### భూపాలపల్లి ఎమ్మెల్యే జి ఎస్ ఆర్

శాయంపేట, నవంబర్ 1, ( సూర్య న్యూస్): మత్స్య కార్మికులు ఆర్థికంగా ఎదగడానికి, వారికి జీవనోపాధి కల్పించడానికి ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని జోగంపల్లి శివారులోని చలివాగు ప్రాజెక్టులో మత్స్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత చేప పిల్లల విడుదల కార్యక్రమం చేపట్టగా, ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జి ఎస్ ఆర్ పాల్గొని ప్రాజెక్టులో చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చేప పిల్లలు ఎదిగే వరకు కార్మికులు ఓపిక పట్టాలని, మార్కెట్లో అమ్మకాలు అయ్యే విధంగా కార్మికులు సహకరించాలని సూచించారు. ప్రాజెక్టులో దళారి వ్యవస్థ ఉండదని స్పష్టం చేశారు. గతంలో ఎమ్మెల్యే చేప పిల్లలు పోసి వ్యాపారం చేశారని, తాను కార్మికుల పక్షాన అండగా నిలబడ్డానని గుర్తు చేశారు. కార్మికులు, సొసైటీ సభ్యులు ముకుమ్మడి చర్చలు పెట్టుకొని సమన్వయంతో పని చేయాలని, సొసైటీని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం జవాబుదారితనంగా ఉంటుందని, ఎలాంటి అవినీతి లేకుండా చూడడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కార్మికులకు, సొసైటీ అభివృద్ధికి తన వంతు




సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని భరోసా ఇచ్చారు. మండలంలో 75 చెరువులు, ఒక రిజర్వాయర్ ఉండగా రిజర్వాయర్లో 12 లక్షల చేప పిల్లలకు మొదటి విడతలో ఆరు లక్షల చేప పిల్లలను విడుదల చేస్తున్నామని, రెండో విడతలో మిగిలిన 6 లక్షల చేప పిల్లలు పోస్తామని, చిన్న కుంటలలో 6 లక్షల చేప పిల్లలు పోయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో , పరకాల మార్కెట్ కమిటీ చైర్మ న్ చందుపట్ల రాజిరెడ్డి, వైస్ చైర్మన్ మారెపల్లి రవీందర్,మత్స్యశాఖ అధికారి నాగమణి, మండల పార్టీ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, పరకాల మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు పోలెపల్లి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు చిందం రవి, దుబాసి కృష్ణమూర్తి, మత్స్యశాఖ సంఘ సభ్యులు, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు తూకంలో తేడాలు వస్తే నిర్వాహకులపై చర్యలు

**తూకం వేసిన ధాన్యాన్ని మిల్లులకు ఎగుమతి చేసే బాధ్యత నిర్వాహకులదే,**

**తూకంలో అవినీతికి పాల్పడితే ఉపేక్షించేది లేదు**

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

శాయంపేట. నవంబర్ 1, ( సూర్య న్యూస్): రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని విక్రయించడానికి కొనుగోలు కేంద్రానికి తీసుకువస్తే నిర్వాకులు 40 కిలోల 650 గ్రాములకు మించి తూకం వేస్తే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యానారాయణ రావు హెచ్చరించారు. మండలంలోని జోగంపల్లి, కొప్పుల, వసంతాపూర్, సూర్యనాయక్ తండ, కాట్రపల్లి, ప్రగతిసింగారం, పత్తిపాక, మైలారం, గట్లకానిపర్తి గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఎమ్మెల్యే పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని, రైతుల కళ్ళల్లో వెలుగులు చూడాలని గత పాలకులు చేయని విధంగా ఏకకాలంలో రెండు లక్షల పంట రుణమాఫీని చేసిందని గుర్తు చేశారు. రుణమాఫీ అందని రైతులు వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేస్తే మార్చి 31 లోగా రుణమాఫీ చేస్తామన్నారు పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో మిగులు రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చడంతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన 10 నెలల కాలంలో 63 వేల కోట్ల మిత్తి కట్టిందని అన్నారు. కరువు పరిస్థితుల్లో కూడా 200 యూనిట్ల ఉచిత కరెంటు, 10 లక్షల ఆరోగ్యశ్రీ, 500 కే గ్యాస్ సిలిండర్, ఆర్టిసి బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం అమలు చేసిందని, జనవరి ఒకటి నుండి రేషన్ షాపుల ద్వారా సన్నబియాన్ని పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రైతులు సన్నధాన్యం పండిస్తే మద్దతు ధర చెల్లించడమే కాక 500 బోనస్ చెల్లిస్తుందని అన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని తాలు లేకుండా 17 లోపు తేమశాతం ఉండేలా చూసుకోవాలని, నిర్వాహకులు ఎక్కువ తూకం వేస్తే ఉపేక్షించేది లేదని, మిల్లులలో కూడా ఎక్కువ తూకం వేసిన మిల్లులను సీజ్ చేస్తామని హెచ్చరించారు. రైతులు కూడా ధాన్యాన్ని ప్యాడి క్లీనర్ ద్వారా శుభ్రం చేసుకోవాలని, రైతులు కరెక్ట్ గా ఉండాలని అన్నారు. రైతులకు అండగా నిలుస్తామని, సెంటర్ నడిపేవారు తమ వారైనా ఉపేక్షించేది లేదని, దోపిడీ, అవినీతి జరిగిన క్షమించేది లేదని హెచ్చరించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు, 5 నెలల్లో మిగిలిన ఆయకట్టు, పి ఆర్ రోడ్లను పూర్తి చేస్తామన్నారు. అనంతరం వ్యవసాయ, సహకార సంఘం అధికారులను కొనుగోలు కేంద్రాలపై నిత్యం పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరకాల మార్కెట్ కమిటీ చైర్మన్చందుపట్ల రాజిరెడ్డి,వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, మండల పార్టీ అధ్యక్షులుధూళిపాల బుచ్చిరెడ్డి, పరకాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్, మాజీ జెడ్పిటిసి చల్ల చక్రపాణి, నాయకులు చిందం రవి,బాసని శాంత రవి,మారేపల్లి క్రాంతి,అబ్బు ప్రకాశ్ రెడ్డి, రాజేందర్, నాగరాజు, వైనాల కుమారస్వామి, రైతులు పాల్గొన్నారు.





## అన్ని గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి



జఫర్ గడ్, నవంబర్ 1 మేజర్ న్యూస్ సూర్య: మండలంలో అన్ని గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య అన్నారు. మండలంలోని తిమ్మాపురం, కోనయిచలం, కోనూరు, రఘునాథ్ పల్లి గ్రామాలలో రైతు కల్లాలకు వద్దకు వెళ్లి, ధాన్యం రాశులను సందర్శించి రైతు బాధలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరోవైపు అన్నదాతలను మబ్బులు అయోమయానికి గురిచేస్తున్నాయి. వరి కోతలు మొదలై రోజులు గడుస్తున్న ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ప్రారంభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం కొనుగోలు లేకపోవడంతో, వర్షం వస్తే ధాన్యాన్ని కాపాడుకోలేని పరిస్థితులలో ప్రైవేటు వారికి తక్కువ ధరకు ధాన్యాన్ని రైతులు అమ్ముకుంటున్నారు. వాస్తవానికి ప్రభుత్వ మద్దతు ధర 2320 కింటానికి ద్వారా ఉన్న, రైతుల పరిస్థితులను ఆసరా చేసుకుని ప్రైవేటు వ్యక్తులు తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు ఆవేదన పడ్డారు. మండలంలో కొనుగోలు సెంటర్ తిమ్మంపేటలో ప్రారంభించి, వదిలివేయడం జరిగింది అన్నారు. మిగతా గ్రామాలలో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రైతులు ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముతున్నారని అన్నారు. వెంటనే ప్రభుత్వం ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన పక్షంలో రైతులను సమీకరించి ప్రతి గ్రామంలో నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు. వెంటనే ప్రభుత్వం కానీ, స్థానిక ఎమ్మెల్యే కలగజేసుకొని కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కొనుగోలు సెంటర్కు వచ్చిన రైతుల వరి ధాన్యానికి ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు సెంటర్లలో రైతులకు కనీస వసతులు కల్పించాలని అన్నారు. వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతు తెలంగాణ రైతు సంఘం పక్షాన డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో శ్యాగ యాదగిరి, సోడియం గంగరా జూ ,శాగ శ్రీనివాస్ ,సాగ వెంకన్న, కోలా శ్రీకాంత్, అనుమానం మహేందర్, సోడియం నాగరాజు, శ్రావణ బోయిన శంకర్ ,సిక్కొండ భరత్, రైతులు పాల్గొన్నారు.

## ఎనుమరేషన్ బ్లాక్‌లో ఇళ్ల జాబితా తయారీ పకడ్బందీగా చేపట్టాలి

**ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కరింగ్ వెయ్యాలి**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

వెంకటాపురం నూగూరు నవంబర్ 1 సూర్య మేజర్ న్యూస్ : ఎనుమరేషన్ బ్లాక్ లో ఇళ్ల జాబితా తయారీ పకడ్బందీగా చేపట్టాలనీ, ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కరింగ్ వెయ్యాలనీ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో శుక్రవారం బొల్లారం, నూగురు, చొక్కాల గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 6 వ తేదీ నుండి చేపట్టే సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే లో భాగంగా హౌస్ లిస్టింగ్ ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కరింగ్ చేస్తున్న తీరును జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూజిల్లా లోని ప్రతి ఎనుమరేషన్ బ్లాక్ లో ఒక్క ఇల్లు కూడా వదిలివేయకుండ ఇళ్ల జాబితా తయారీ పకడ్బందీగా చేపట్టాలనీ, ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కరింగ్ వేయాలని అధికారులను సూచించారు. హౌస్ లిస్టింగ్ చేయు సమయం లో ఇంటి యజమాని పేరు, ఫోన్ నంబర్ నమోదు చేసుకోవాలనితెలిపారు. మండల అభివృద్ధి అధికారులు, మండల తాహసిల్దార్లు, మండల పంచాయతీ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శులతో, ఎనిమిరేటర్స్, సూపర్వైజర్లతో సమన్వయం చేసుకొని ఏ రోజు ఏ గ్రామం నందు, ఏ వార్డు నందు హౌస్ లిస్టింగ్ జరుగుతుందో దానికి సంబంధించిన వివరాలు ప్రజలందరికీ ముందస్తు గా తెలియచేయాలని సూచించారు.శనివారం, ఆదివారం రెండు రోజులు హౌస్ లిస్టింగ్ ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కరింగ్ చేయడం, ప్రతి ఇంటికి సంబంధించిన వివరాలు తీసుకోవడం కొరకు ఎనుమరేటర్స్ ఇంటింటికి రావడం జరుగుతుందనీ, జిల్లా ప్రజలందరూ వారు వారి ఇంటి వద్ద ఉండాలని ఈ యొక్క సర్వేకు సహకరించాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, తదితరులు ఉన్నారు.









# సమగ్ర ఇంటింటి సర్వేను

# విజయవంతం చేయాలి

### మండల ప్రత్యేక అధికారి డి.సురేష్

గీసుగొండ నవంబర్ 1 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సామాజిక,ఆర్థిక, విద్య,రాజకీయ, కుల సర్వేను గ్రామాల ప్రత్యేక అధికారులు,పంచాయితి కార్యదర్శులు, ఎంపిక చేసిన ఎన్యుమరేటర్ లు సమన్వయంతో విజయవంతం చేయాలని గీసుగొండ మండల ప్రత్యేక అధికారి యస్సీ కార్పొరేషన్ ఈడి డి. సురేష్ అన్నారు. గీసుగొండ మండల పరిషత్ కార్యాలయంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.ఈ సంధర్భంగా అయన మాట్లాడుతూ మండలములో 84 మంది ఎన్యుమారెటర్ల చే సర్వే నిర్వహించ నున్నట్లు. వివరించారు.10 మంది ఎన్యుమరేటర్ల కు ఒక సూపర్ వైజర్ ను నియమించినట్లు తెలిపారు.56 ప్రధాన ప్రశ్నలు 19 అనుబంధ మొత్తం 75 తో కూడిన వివరాలను కచ్చితమైన సమాచారం తో ఎన్యుమ్నేటర్లు సేకరించాలని సూచించారు. సేకరించిన డేటా ను సూపర్ వైజర్లు పరిశీలించాలన్నారు. మండలములో ఈ నెల 16 వరకు సర్వే పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమములో తహసీల్దార్ యం డి రియాజుద్దీన్,ఎంపిడిఓ వి. క్రిష్ణ వేణి, సూపర్ డెంట్ కమలాకర్, డిటి రవీందర్ రావు,ప్రత్యేక అధికారులు సుధాకర్,హరి ప్రసాద్ బాబు,వేణు,విజయ లక్ష్మి,సుజాత, ఎపియం సురేష్ కుమార్, ఎపిఓ చంద్ర కాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పంట కొనుగోలు కేంద్రాలో రైతులు పడుతున్న బాధలు

# కాంగ్రెస్ పార్టీ నాయకులకు కనిపించడం లేదా

### బిఆర్ఎస్ పార్టీ నేత గోవింద్ నాయక్

### ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన నేతలు



గోవిందరావుపేట, నవంబర్ 1 (మేజర్ న్యూస్ సూర్య) : ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్ముకునేందుకు అన్నదాతల బస్సులు పడుతున్న కాంగ్రెస్ నేతలు మాత్రం పట్టించుకోవడంలేదని బి.ఆర్.ఎస్ నేత గోవింద నాయక్ దుయ్యబట్టారు. శుక్రవారం మండలంలోని చల్వాయి గ్రామంలో రైతులు ఆరబోసిన వరి ధాన్యాన్ని స్థానిక గ్రామ శాఖ అధ్యక్షులు నాం పూర్ణ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సన్నవడ్లు రైతులకు పండించమని ప్రోత్సహిస్తే దొడ్డువడ్లు ఎందుకు చేయొద్దు అని ప్రశ్నించిన నాయకులు ఇవాళ ఏం మాట్లాడుతున్నారో సన్న వడ్లకు కూడా కోతలు పెట్టే పరిస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. రాత్రింబవళ్ళు కష్టపడి పండించిన పంటను కొనే దిక్కులేని పరిస్థితుల్ల రైతులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు ఎన్నికలో ఇచ్చిన గిట్టుబాటు ధర హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుండే రైతుల కష్టాలు మొదలయ్యాయని అన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి చెమటోడ్చి పండించిన పంటను కొనుగోలు కేంద్రాలకు అమ్మకానికి తీసుకు వస్తే అకాల వర్షాలతో పంట తడిస్తే పట్టించుకునే నాథుడే లేడని ఆనాడు రైతులకు ఎన్నికలో ఇచ్చిన హామీలకు ఇపుడు కొనుగోలు కేంద్రాల్లో పరిస్థితులు పూర్తిగా భిన్నంగా ఉన్నాయి అని అన్నారు. గోవిందరావు పేట మండలంలోని చల్వాయి గ్రామంలోని తడిచిన వరి ధాన్యం దగ్గరికి వెళ్ళి పరిశీలించగా ఇంకా కొనుగోలు కేంద్రాన్ని ఓపెన్ చేయలే మొత్తం ధాన్యం తడిచింది వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్వయంగా పరిశీలించి రైతులతో మాట్లాడారు. నాలుగు నెలల పాటు రాత్రింబవళ్ళు కష్టపడి పండించిన పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకు వస్తే ఇక్కడ పట్టించుకునే నాథుడే కరువయ్యాడు అని వాపోయారు. కొనుగోలు కేంద్రాల్లో అధికారులు సరైన ఏర్పాట్లు చేయకుండా, కనీస వసతులు కల్పించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వాతావరణ మార్పులతో అకాల వర్షాలు కురిసే పరిస్థితులు ఉన్న ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోకపోవడం వలన రైతులు నష్టపోయే పరిస్థితి ఉంది అని అన్నారు. ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాలను మానుకొని మొద్దునిద్ర వీడి గిట్టుబాటు ధర ఇచ్చి కొనుగోలు కేంద్రాలను అధిక సంఖ్యలో పెంచి, కొనుగోలు కేంద్రాల్లో వసతులు కల్పించి, అధికారులను అప్రమత్తం చేసి త్వరిత గతిన రైతులు పండించిన పంటను పూర్తిస్థాయిలో ఎలాంటి కండిషన్లు లేకుండా సకాలంలో చివరి గింజ వరకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని అని డిమాండు చేశారు. లేని పక్షంలో రైతుల తరుపున ప్రధాన ప్రతిపక్ష పార్టీగా రైతులకు పూర్తి స్థాయిలో న్యాయం జరిగే వరకు రైతులకు అండగా ఉంటాం అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు నామ్ పూర్ణ, తదితరులు పాల్గొన్నారు.



# కల్తీ లేని నిత్యావసర సరుకులు అందించడమే

# మున్నూరు కాపు మహిళా పరిస్పర సహాయ సహకార సంఘం లక్ష్యం

### మున్నూరు కాపు మహిళా మాక్స్ సొసైటీ

### కార్యనిర్వాహన అధికారి పుటం పురుషోత్తమ రావు



తాడువాయి, నవంబర్ 1 (మేజర్ న్యూస్ సూర్య) : ఉత్పత్తి దారుని నుండి వినియోగ దారునికి నేరుగా మధ్యాదలారి లేకుండా కల్తీ లేని నిత్యావసర సరుకులు అందించడమే ఏర్పడ్డ సంస్థనే మున్నూరు కాపు మహిళా పరిస్పర సహాయ సహకార సంఘం లిమిటెడ్ (మున్నూరు కాపు మహిళా మాక్స్ సొసైటీ ) మున్నూరు కాపు మహిళా మ్యాక్స్ సొసైటీ కార్య నిర్వహణ అధికారి పుటం పురుషోత్తం రావు అన్నారు. శుక్రవారం మేడారం లోని సమ్మక సారలక్క వనదేవతలను దర్శనం చేసుకున్నారు. అనంతరం అతిధి గృహములో మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల మధుసూదన్ పటేల్ అధ్యక్షతన జరిగిన మున్నూరు కాపు మహిళా మాక్స్ సొసైటీ డైరెక్టర్ ల ప్రమాణ స్వీకార కార్యక్రమములో సొసైటీ ఉన్నత కార్యనిర్వాహన అధికారి పుటం పురుషోత్తమ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరు గాలం ఎండనక, వాన అనక, పకృతి విలయాలను తట్టుకొని పంటలు పండిస్తే పండించిన పంటలకు గిట్టు బాటు ధర రాక మధ్య దళారిలా మోసలకు మోస పోతున్నారని ఆయన వాపోయారు. రైతులు పండించిన పంటలను నేరుగా గిట్టు బాటు ధరచ్చి రైతు ఉత్పత్తులను కొని మహిళా మాక్స్ ద్వారా సహకార పద్ధతిలో వినియోగదారుని కి అందించి అటు రైతుకు ఇటు వినియోగ దారునికి న్యాయం చేస్తుంది అని అన్నారు. సంస్థ చైర్ పర్సన్ ఏటిగడ్డ అరుణ పటేల్ మాట్లాడుతూ వస్తు సేకరణ చేసి సభ్యులు పంచు కోవడం పరస్పర సహాయం సహకారం అందించు కోవడం కల్తీ లేని వస్తువులతో సభ్యుల ఆరోగ్యాలు కాపాడడం ముఖ్య ఉద్దేశము అన్నారు. మున్నూరు కాపు మహిళా మాక్స్ లో సభ్యులుగా చేరాలి అంటే ఒక వంద రూపాయలు షేర్ వాల్యూ అని అటువంటి షేర్స్, ఒక సభ్యురాలు 10 వరకు పర్మితంగా కొనవచ్చు అన్నారు. వినియోగితా సేవలు పొందడానికి సాధారణ సభ్యత్వము వంద రూపాయలు కట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 25 మంది జిల్లా డైరెక్టర్ లతో ఉన్నత కార్యనిర్వహన అధికారి పుటం పురుషోత్తం రావు ప్రమాణ స్వీకారం చేపించి ఎన్నిక ధ్రువ పత్రములు అంద చేశారు.ఈ కార్యక్రమంలో ఏటిగడ్డ అరుణ పటేల్ చైర్ పర్సన్ గా డైరెక్టర్ లు గా ఆవుల విజయ లక్ష్మి రామారావు పటేల్, పిట్టల సుజాత మధుసూదన్ పటేల్, పెండల సరస్వతి సంపత్ పటేల్, మిల్కరి లక్ష్మి కన్నయ్య పటేల్, నాగిశెట్టి పద్మ ప్రసాద్ పటేల్, బొజ్జ రజిత రమేష్ పటేల్ వేల్పుల మాదవి శ్రీనివాస్ పటేల్, చిందం ఇందిరా మహేందర్ పటేల్, ఆకుల రాధికా సత్యనారాయణ పటేల్, పర్వత సంధ్య సతీష్ పటేల్, మీడివెల్లి అన్న పూర్ణ సంపత్ పటేల్, పోరెడ్డి జయ శ్రీనివాస్ పటేల్, మట్టి మంజుల బాలరాజు పటేల్, మున్నూరు సావిత్రి జయపాల్ రెడ్డి పటేల్, గోపాల విజయలక్ష్మి బాలరాజు పటేల్, మాలి నిర్మల కరుణాకర్ పటేల్, ఉప్పు పద్మ రవీందర్ పటేల్, కడారి మహేశ్వరీ రమేష్ బాబు పటేల్, బీ యన్ లక్ష్మి దేవి సుధీర్ పటేల్, ముంగి చంద్ర కళ ధనంజాయ్ పటేల్, బండారు శోభ రవీందర్ పటేల్ తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు.



# అక్కడ కుటుంబానికో సమాధి....!



**ప్రత్యేకతను చాటుకుంటున్న తిమ్మరాయిని పహాడ్**

**గ్రామంలో ప్రత్యేకంగా సమాధుల నిర్మాణం**

**వందేళ్లకు పైగా ఇదే పద్ధతి... నేడు ఆత్మల పండుగ**





చెన్నారావుపేట నవంబర్ 1 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని తిమ్మరాయినిపహాడ్ గ్రామానికో ప్రత్యేకత ఉంది. సుమారుగా మూడు వందల కుటుంబాలు జీవిస్తున్న ఈ ఊరిలో కుటుంబానికో సమాధి ఉంటుంది. ఆయా కుటుంబాల్లో ఎవరు ఎప్పుడు చనిపోయినా సమాధి సిద్ధంగా ఉంటుంది. వినడానికి వింతగా ఉన్నా ఇది నిజం. గ్రామంలో నివసిస్తున్న క్రైస్తవ కుటుంబాలు గత వందేళ్ళకు పైగా ఇదే ఆచారాన్ని పాటిస్తున్నాయి. తమ వారెవరైనా చనిపోతే భూస్థాపిత స్థలం పేరుతో ఏర్పాటు చేసుకున్న ప్రాంగణంలో ప్రత్యేకంగా నిర్మించుకున్న సమాధిలో ఖననం చేస్తారు. ఒకే సమాధిలో నలుగురి నుంచి ఆరుగురి వరకు ఖననం చేసేలా గ్రామంలో సమాధులను నిర్మించడం విశేషం.

## పది అడుగుల లోతులో సమాధి నిర్మాణం...

పది అడుగుల లోతులో దీర్ఘ చతురస్రాకారంలో సమాధిని నిర్మిస్తారు. కింది భాగంలో గచ్చు చేసి రెండు మూడు అడుగుల ఎత్తు వరకు గోడ కడతారు. సమాధి పైన సిమెంటు, ఇనుప రేకులతో తయారుచేసిన బరువైన మూత లాంటిది ఏర్పాటు చేస్తారు. ఇది తలుపులా ఉండి అవసరమైనప్పుడు తెరిచేలా ఉంటుంది. ఒక కుటుంబంలో మొదట చనిపోయిన వ్యక్తి మృతదేహాన్ని కింది భాగాన ఖననం చేస్తారు. పైన నాలుగు షాబాద్ బండలు వేసి మూసివేస్తారు. ఆ తర్వాత పైన మూతను అమరుస్తారు. కుటుంబంలో మళ్లీ మరో వ్యక్తి చనిపోయినప్పుడు సమాధి మూతను తీసి ఇదే పద్ధతిలో పైన ఖననం చేస్తారు. ఇలా ఒకే సమాధిలో నలుగురి నుంచి ఐదుగురు లేదా ఆరుగురికి వరకు ఖననం చేశారు.

## నేడు ఆత్మల పండుగ...

ప్రతి ఏడాది నవంబర్ 2 వ తేదీన క్రైస్తవులు ప్రపంచవ్యాప్తంగా ఆత్మల పండుగను ఘనంగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా పూర్వీకుల సమాధులను శుభ్రం చేయడం, వాటికి రంగులు వేయడంతో పాటు పూలతో ప్రత్యేకంగా అలంకరిస్తారు. సమాధుల వద్దకు వెళ్లి తమ వారి ఆత్మలకు శాంతి కలగాలని కొవ్వొత్తులను వెలిగించి ప్రత్యేక ప్రార్ధనలు చేస్తారు. చిన్న చిన్న తప్పులు చేసిన వారు అటు స్వర్గానికి ఇటు నరకానికి వెళ్లకుండా మధ్యలో ఉండిపోతారని అటువంటి వారి ఆత్మలు ప్రభువు సన్నిధికి చేరడానికి మృతుల సంస్మరణ దినోత్సవం జరుపుకోవడమే ఆత్మల (సమాధుల) పండుగని గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా సమాధుల వద్ద ప్రత్యేక పూజలు, ప్రార్ధనలు, దానధర్మాలు చేస్తారని వారు వెల్లడించారు.

## నా చిన్ననాటి నుండి పండుగను చూస్తున్న...



కొండవీటి ప్రదీప్ కుమార్, పునీత రాయప్ప చర్చి పెద్ద, తిమ్మరాయిని పహాడ్.నా చిన్ననాటి నుండి ఆత్మల పండుగను చూస్తున్న. ప్రతి ఏడాది ఈ పండుగను అత్యంత వైభోపేతంగా గ్రామస్తులంతా కలిసి జరుపుకుంటాం. ఈరోజు అందరం ఒకే చోట కలుసుకోవడం ఆనందంగా ఉంటుంది. అలాగే గ్రామంలో పండుగ సందడి వాతావరణం కూడా కనిపిస్తుంది.

## చనిపోయిన వారిని స్మరించుకుంటాం



తుమ్మ యాగారెడ్డి, పునీత రాయప్ప చర్చి ఫాదర్, తిమ్మరాయిని పహాడ్.

ఆత్మల పండుగ రోజున చనిపోయిన వారిని స్మరించుకుంటాం. ఈ పండుగను పురస్కరించుకొని మా గ్రామానికి చెందిన వారు ఎక్కడున్నా ఇక్కడికి వస్తారు. గ్రామంలోని పూర్వీకుల ఆత్మల శాంతి కోసం సమాధుల వద్ద పూలతో ప్రత్యేకంగా అలంకరించి కొవ్వొత్తులను వెలిగించి ప్రత్యేక ప్రార్ధనలు చేస్తాం. ప్రతి ఏడాది ఆత్మల పండుగను ఘనంగా నిర్వహించుకుంటాం.

# క్రీడాకారులకు టీ షర్టులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

## తొగరు గోవర్ధన్ రెడ్డి- విజయ దంపతుల జ్ఞాపకార్థం టీ షర్టుల బహుకరణ




చెన్నారావుపేట నవంబర్ 2 (సూర్య మేజర్ న్యూస్): క్రీడాకారులకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి టీ షర్టులను శుక్రవారం పంపిణీ చేశారు. 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో అండర్ -14, అండర్ -17 విభాగాలలోని బాల, బాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ ఆటలను వరంగల్ లోని 'ఓ' సిటీ గ్రౌండ్ లో నవంబర్ 5, 6 వ తేదీలలో నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా చెన్నారావుపేట-నెక్కొండ మండలాల జోన్లకు సంబంధించి క్రీడా పోటీలకు ఎంపికైన 144 మంది క్రీడాకారులకు చెన్నారావుపేట సొసైటీ మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి తన తల్లిదండ్రులు తొగరు గోవర్ధన్ రెడ్డి-విజయ దంపతుల జ్ఞాపకార్థం టీ షర్టులను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి స్ఫూర్తితో బహుకరించారు. ఈ టీ షర్టులను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వ్యాయామ ఉపాధ్యాయులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట మాజీ ఎంపీపీ బాదావత్ విజేందర్, మంద శంకర్, మహమ్మద్ సుభాన్, ప్రభుత్వ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు గుగులోతు బిక్షపతి, వీరగోని స్వప్న, కె. సుధాకర్, కె. నర్సింహా రాములు, జి. వెంకన్న, జి. టాకూర్ లు పాల్గొన్నారు.

# ఐదో తెలంగాణ స్పెషల్ పోలీస్ బెటాలియన్‌లో

# ఘనంగా రాష్ట్రీయ ఏక్తా దివాస్ కార్యక్రమం



గోవిందరావుపేట, నవంబర్ 1 (మేజర్ న్యూస్ సూర్య) : తెలంగాణ స్పెషల్ పోలీస్ ఐదవ బెటాలియన్ లో రాష్ట్ర ఏక్తా దివాస్ (జాతీయ ఐక్యత దినోత్సవం) కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చేసిన బెటాలియన్ కమాండెంట్ టి అలెక్స్ సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి గౌరవ వందనం ఇవ్వడం జరిగింది. అనంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్ ని స్మరించుకొని దేశాన్ని ఐక్యతగా ఉంచుటకు సర్దార్ వల్లభాయ్ చేసినటువంటి కృషిని గుర్తు చేసుకున్నారు. అనంతరం బెటాలియన్ సిబ్బంది చేత జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ - ఎన్ పెద్దబాబు రిజర్వ్ ఇన్స్పెక్టర్లు -కార్తీక్, సాల్మన్ రాజ్, శ్రీనివాసులు, అన్నయ్య, రాంప్రసాద్ మరియు ఇతర బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు



## నివాళులర్పించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్

చెన్నారావుపేట నవంబర్ 1 (సూర్య మేజర్ న్యూస్): భారత దేశ మొదటి మహిళ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలను స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ స్వర్గీయ మాజీ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్ల పెల్లి నర్సయ్య గౌడ్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు సాధు మధు సుధన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ లు సిద్దన రమేష్, తప్పెట రమేష్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సంపత్ రెడ్డి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు అమీరొద్దీన్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భాస్కర్ నాయక్, మార్కెట్ డైరెక్టర్ కొరె కుమారస్వామి, సొసైటీ మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి, జోరు వీరయ్య, బొంత శ్రీను, కుండె కుమారస్వామి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, మెంతుల రమేష్, తోట రాము, చెవ్వ వెంకన్న, బొంత సారయ్య, ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బక్కన్న, సునీల్, కూస సుదర్శన్, ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు తిరుపతి రెడ్డి, బాలు నాయక్, మహేందర్, హనుమ నాయక్, రాజశేఖర్, చిందం కుమార్, కుమారస్వామి, ప్రభాకర్, నర్సింహ, వీరస్వామి, ఈర్య నాయక్, రవి నాయక్, నాయకులు మల్లా రెడ్డి, స్వామి, పుల్లా రెడ్డి, భిక్షపతి, ఎల్లగౌడ్, ఈగ సాగర్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కందిక ప్రవీణ్ కుమార్, మైనార్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి షేక్ ఖాయాజ్, యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు లక్క రాజు, బొంత కుమార్, హంస భద్రయ్య, వీరస్వామి, రాజు, శివ, మొగిలి సుమన్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దీపావళి వేడుకలు



భూపాలపల్లి రూరల్ నవంబర్ 1 మేజర్ న్యూస్ సూర్య: భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సర్వేనెంబర్ 280లో భగత్ సింగ్ కాలనీవాసులు దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించుకు న్నారు. చెడుపై మంచి సాధించిన సందర్భంగా చేసుకునే దీపావళి పం డుగను పురస్కరించుకొని భగత్ సింగ్ కాలనీ ప్రజలు సంతోషంగా వేడుకలను జరుపుకున్నారు. ఈ సంద ర్భంగా భగత్ సింగ్ కాలనీవా సులు ఎండి యాకూబ్ పాషా ,శేషగిరి ,కొట్టకొల్ల భారతి మాట్లాడుతూ పేద ప్రజలు వేసుకున్న ఇండ్లకు ప్రభుత్వం ఇంటి నెంబర్లు కేటాయిం చాలని, మంచినీటి వసతులు కల్పించాలని కోరారు. ఇందిరమ్మ పథకం కింద కాలనీ వాసులకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని కోరారు. గత రెండు సంవత్సరాలుగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పేద ప్రజలు వేసు కున్న ఇండ్లకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేడు సమగ్ర సమాచార సేకరణపై ప్రజాభిప్రాయ సేకరణ

భూపాలపల్లి రూరల్ నవంబర్ 1 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణలో వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్, సభ్యులు నవంబర్ 2వ తేదీన హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అన్ని వర్గాల ప్రజల సమగ్ర సమాచార సేకరణపై ప్రజాభిప్రాయ సేకరణ జరుపుతున్నట్లు ఇంచార్జి కలెక్టర్ దివాకర తెలిపారు. జిల్లా పరిధిలోని బిసి, యం.బి.సి, ఎస్.సి, ఎస్టీ, ఓ బి.సి , మైనారిటీ కులాలకు చెందిన ప్రతినిధులు వ్యక్తిగతంగా కానీ సంస్థ తరుపున కానీ కులాలలో ఉన్నటువంటి సమస్యలు రాజకీయ, సామాజిక, ఆర్థికపరమైన అభ్యర్ధనలు, సలహాలు, ఆక్షేపణలను కమిషన్ చైర్మన్ లేదా సభ్య కార్యదర్శి పేరిట బహిరంగ విచారణ రోజున 6 సెట్ల కాపీలతో పాటు 20/- రూపాయలు నాన్ జ్యుడీషియల్ స్టాంపు పేపర్ అఫిడవిట్ సమర్పించి ప్రత్యక్ష విచారణకు హనుమకొండ లోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో హాజరు కావాల్సిందిగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ దివాకర తెలిపారు

# ఈనెల 6 నుండి సామాజిక ఆర్థిక సర్వే

## చెన్నారావుపేట ఎంపీడీవో నల్ల శ్రీవాణి

చెన్నారావుపేట నవంబర్ 1 (సూర్య మేజర్ న్యూస్): ఈనెల 6 వ తేదీ నుండి గ్రామాలలో సామాజిక ఆర్థిక సర్వేను నిర్వహిస్తున్నట్లు చెన్నారావుపేట ఎంపీడీవో నల్ల శ్రీవాణి తెలిపారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎన్యుమరేటర్స్, సూపర్వైజర్స్, పంచాయతీ కార్యదర్శులతో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఈనెల ఆరవ తేదీ నుండి గ్రామాలలో నిర్వహించనున్న సామాజిక ఆర్థిక సర్వే పై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామాలలో సర్వే నిర్వహించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఫణి కుమార్, మండల పంచాయతీ అధికారి శ్రీధర్ రాజు, మిషన్ భగీరథ ఇంట్రా ఏఈ రణధీర్, పిఆర్ ఏఈ సృజన్ కుమార్, ఉపాధి



హామీ ఈసీ కిషోర్ కుమార్, పశు వైద్యాధికారి మంజిలాల్, ఐసిడిఎస్ సూపర్ వైజర్ లు రాధ, పారిజాతం, ఏఈవోలు తిరుపతి, శశి కుమార్, కళ్యాణి, కిరణ్మయి, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇరువై సూత్రాల పథకాన్ని ప్రవేశపెట్టిన మహోన్నతమైన వ్యక్తి ఇందిరాగాంధీ

## ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్

టేకుమట్ల నవంబర్ 01 మేజర్ న్యూస్ సూర్య: భారతదేశంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంస్కరణలతో పాటు 20 సూత్రాల అమలకు కృషిచేసిన మహోన్నతమైన వ్యక్తి ఇందిరాగాంధీ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు.భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు టేకుమట్ల మండల కేంద్రంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమండ్ల క్రాంతి గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ హాజరై గురువారం టేకుమట్ల మండల కేంద్రాలో ఘనంగా వర్ధంతి వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సతీష్ గౌడ్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం 20 సూత్రాల పథకాన్ని ప్రవేశపెట్టిన మహోన్నత వ్యక్తి ఇందిరాగాంధీ ప్రపంచ దేశాల అగ్రనాయకుల మన్ననలు పొందిన ఉక్కుమహిళ మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ. అని ఇందిరాగాంధీ 40వ వర్ధంతి సందర్భంగా.పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం 20 సూత్రాల పథకాన్ని ప్రవేశపెట్టిన మహోన్నత వ్యక్తి ఇందిరాగాంధీ అని,బ్యాంకులను జాతీయం చేసి పేద ప్రజలకు బ్యాంకింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి అని,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారి ఆశయాలను కొనసాగించి బడుగు



బలహీన వర్గాల కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. మన దేశ కీర్తిని ప్రపంచ నలుమూలలా చాటిచెప్పిన గొప్ప మహిళ ఇందిరాగాంధీ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ కొనియాడారు.వారి రాజకీయ,వ్యక్తిగత జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని శక్తివం తమైన నాయకురాలిగా దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఇంది రాగాంధీ దేశానికి అందించిన నిరూపమాన సేవలు నాటితరం నాయకులకే కాదు.నేటి తరం నాయకులకు సైతం స్ఫూర్తిదాయకమన్నారు. భారతదేశ పేదరిక నిర్మూలన కోసం ఇందిరాగాంధీ చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నాంపల్లి వీరేశం,మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం,బండి రవీందర్ గౌడ్,బొల్లి కొండ రాజయ్య,కోశాధికారి శాస్త్రాల కిరణ్. జిల్లా నాయకులు కత్తి సంపత్ ,తోట గట్టయ్య ,మండల నాయకులు అమ్ము తిరుపతి.కొయ్యల చిరంజీవి, ఎలబోయిన రాజేందర్,వంగ నరేష్,దేవేందర్ రావు,కోరే చంద్రమౌళి,దూడం రాములు,యూత్ నాయకులు నామని సాయి కిరణ్.రాజు కొడగానే అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేసిన కడియం



జఫర్ గడ్, నవంబర్ 1 మేజర్ న్యూస్ సూర్య: ఆనారోగ్యంతో బాధపడుతున్న భాదితులకు సీఎం సహాయ నిధి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. జఫర్గడ్ మండలం తమ్మడపల్లి జి గ్రామానికి చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే కడియం శ్రీహరి గురువారం తన నివాసంలో బాధిత కుటుంబానికి అందజేశారు. కాంగ్రెస్ నాయకులు స్టేషన్ ఘనపూర్ మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ ప్రభాకర్ బాధితులు సమస్యలను ఎమ్మెల్యే కడియం శ్రీ హరి దృష్టికి తీసుకెళ్ళడం ఆయన ప్రత్యేక దృష్టి సారించి బాధిత కుటుంబానికి రెండు లక్షల 25 వేల రూపాయల చెక్కును అందించడంతో కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కడియం. శ్రీహరి కి, మారపల్లి ప్రభాకర్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ నెంబర్ సంపత్,ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి కొంతం.లక్ష్మీమీనారాయణ, గాదె అంబేదకర్, పులి హరీష్ పాల్గొన్నారు.

## మూడు ట్రాక్టర్లలో డీజిల్ దొంగతనం



దేవరుప్పుల నవంబర్ 01 (మేజర్ న్యూస్ సూర్య): దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన ట్రాక్టర్ యజమానులు తాళ్లపెల్లి నర్సయ్య, కారుపోతుల సతీష్, ఆకుల శ్రీను వీరు ముగ్గురు తమ మూడు ట్రాక్టర్లను మండల కేంద్రంలోని దుర్గమ్మ గుడి సమీపంలో ఉన్న తమ ఇండ్ల ముందు రోజువారిగానే పార్కు చేశారు. అయితే మరుసటి రోజు కిరాయికి వెళ్లవలసి ఉండగా తమ ట్రాక్టర్లలో డీజిల్ నింపుకొని వచ్చి ఇంటి ముందు పార్కు చేసిన ట్రాక్టర్లలో గురువారం రాత్రి కొందరు గుర్తుతెలియని దొంగలు మూడు ట్రాక్టర్ల డీజిల్ వైర్లను కట్ చేసి డీజిల్ దొంగతనం చేశారు. ఈ సంఘటన గూర్చి స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఎస్సై సృజన్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.





## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

పర్వతగిరి (నవంబర్ 1 )సూర్య న్యూస్ : పర్వతగిరి మండలం కళ్ళెడ గ్రామానికి చెందిన కొత్తపల్లి రాకేష్ రావు తల్లిగారు చిలకమ్మ ఇటీవల చనిపోయారు తెలుసుకున్న మాజీ పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారి కుటుంబాన్ని పరామర్శించారు. మీ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మనోజ్ గౌడ్ మాజీ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వరరావు పర్వతగిరి మాజీ సర్పంచ్ మాలతి సోమేశ్వరరావు రంగు కుమార్ సంపెల్ల వెంకన్న ఎర్రబెల్లి వెంకటయ్య సంపెల్లి దేవేందర్రావు కొమరయ్య అశోక్ శ్రీకాంత్ బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి ఎర్రబెల్లికి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన బబ్బూరి శ్రీకాంత్ గౌడ్



దేవరుప్పుల నవంబర్ 01 (మేజర్ న్యూస్ సూర్య): దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని తన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి స్వీట్ బాక్స్ అందజేసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన బీఆర్ఎస్ జనగామ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్. ఈ సందర్భంగా టపాసుల వెలుగులతో, దీపకాంతుల జ్యోతులతో, సిరిసంపదల రాసులతో ఈ దీపావళి ప్రతి ఇంట సిరులపంట కురిపించాలని, కారుచీకట్లను దీపాల కాంతులు తరిమేసినట్లుగా ప్రజల కష్టాలను తరిమేయాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని తెలిపారు.

## సమగ్ర వివరాలతో సర్వే చేపట్టండి

### బల్దియా అదనపు కమిషనర్ జోనా

### ఏన్యుమనేటర్లకు శిక్షణ తరగతులు నిర్వహించిన అధికారులు

వరంగల్ ప్రతినిధి నవంబర్1 మేజర్ న్యూస్(సూర్య): సమగ్ర వివరాలతో సర్వే చేపట్టాలని బల్దియా అదనపు కమిషనర్ జోనా అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ నెల 6 నుండి 18 వరకు నిర్వహించనున్న సామాజిక,ఆర్థిక, విద్య,ఉపాధి,రాజకీయ సర్వే నిర్వహించనున్న నేపథ్యం లో వరంగల్ జిల్లా లో గల బల్దియా పరిధి ప్రాంత (కాశీ బుగ్గ సర్కిల్) వార్డు లలో సర్వే నిర్వహించు ఏన్యుమనేటర్లకు పోచమ్మ మైదాన్ అబ్బాస్ వేడుకల మందిరం లో ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులకు డిప్యూటీ కమిషనర్ కృష్ణా రెడ్డి ఆధ్వర్యం లో అదనపు కమిషనర్ జొనా పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ కమిషనర్ ఆదేశాల మేరకు సర్వేలో పాల్గొనే ఏన్యుమనేటర్లకు శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. సర్వేకు ఎంపికైన మున్సిపల్ సిబ్బంది,రిసోర్సు పర్సన్స్, అంగన్వాడి టీచర్లు,ఆశ వర్కర్లు, మున్సిపల్ బిల్ కలెక్టర్లు,వార్డు ఆఫీసర్ల కు శిక్షణ ఇవ్వడం



జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం రూపొందించిన 73 ప్రశ్నల తో కూడిన ప్రశ్నావళి పై సంపూర్ణ అవగాహన కల్పించుకొని సమగ్ర సమాచారంతో సర్వే నిర్వహించాలని అన్నారు.ప్రతి ఎన్యుమనేటర్ వారికి కేటాయించిన గృహాల సంబంధిత సమాచార జాబితాను సిద్ధం చేసుకొవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్వోలు షహజాది బేగం శ్రీనివాస్,సూపరిండెంట్ హబీబ్, టీఎంసీ రమేష్ ఐటి మేనేజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంజెపి గురుకులంలో విద్యార్థుల సంబరాలు



గణపురం నవంబర్ 01 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండలంలోని గాంధీ నగర్ మహాత్మ జ్యోతిబాపూలే బిసి సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులు శుక్రవారం సంబరాలు జరుపుకున్నారు. కాస్మొటిక్, డైట్ చార్జీలు ప్రభుత్వం పెంచిన సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ఏ.స్వప్న ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయురాలు స్వప్న, విద్యార్థులు మాట్లాడుతూ ప్రభుత్వం తమకు ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న డైట్,కాస్మొటిక్ చార్జీలు పెంచినందున హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి,ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ.తిరుపతమ్మ, డి డబ్ల్యు.సౌజన్య,పిఈటి కళ్యాణి, హెచ్ ఎస్.ప్రణయ పల్లవి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీకి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి



కేసముద్రం,నవంబర్ 1, మేజర్ న్యూస్ (సూర్య): దీపావళి పర్వదినం పురస్కరించుకొని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి గురువారం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, డి.ఎస్.పి తిరుపతిరావు, మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య లను ఆయా కార్యాలయాలలో కలిసి దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి వెంట కాంగ్రెస్ పార్టీ ఇనుగుర్తి మండల అధ్యక్షులు కూరెల్లి సతీష్, జున్నుతుల దేవేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ ప్రముఖులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బుడిగె సతీష్‌గౌడ్







గూడూరు నవంబర్ 1 మేజర్ న్యూస్ (సూర్య): దీపావళి పర్వదినం సందర్భంగా మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బుడిగె సతీష్‌గౌడ్ పలువురు ప్రముఖ నేతలను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సన్మానించారు. ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ ని కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ని, అయ్యప్ప రెడ్డిగారిని హైదరబాద్‌లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి బుడిగె సతీష్‌గౌడ్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

# భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి

కేసముద్రం, నవంబర్ 1, మేజర్ న్యూస్ (సూర్య):50 సంవత్సరాలు నిండిన భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఏఐటీయూసీ మండల అధ్యక్ష, కార్యదర్శులు చొప్పరిశేఖర్,మంద భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏఐటీయూసీ అనుబంధ మిత్ర బిల్డింగ్ పెయింటర్ వర్కర్స్ యూనియన్ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా చొప్పరి శేఖర్, మంద భాస్కర్ మాట్లాడుతూ.. భవన నిర్మాణ కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని అన్నారు. నిర్మాణ రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా రావలసిన బెనిఫిట్స్ సకాలంలో అందటం లేదని అన్నారు. ఇది అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. కొత్తగా లేబర్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న కార్మికులను అనేక కొర్రీలతో ఇబ్బంది పెట్టడం సరైంది కాదన్నారు. లేబర్ ఆఫీసు కూత వేటులో ఉన్న మహబూబాబాద్ లో కేసముద్రం మండలాన్ని చేర్చాలన్నారు. వివాహం, ప్రసూతి కానుకలను 50 వేలకు పెంచాలని, సహజంగా మరణిస్తే కార్మికుల కుటుంబాలకు అందాల్సిన నష్టపరిహారాన్ని రూ.5 లక్షల కు పెంచాలని, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని, నిర్మాణరంగ కార్మికులకు పనిముట్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మడత నారాయణ, వేల్పుకొండ ఏలియా, లింగాల శ్రీనివాస్, సింగారపు కుమార్, లైసెట్టి భాస్కర్, దండు యాకయ్య, యాక స్వామి, మంద మహేష్ , తాండ్ర అనిల్, కట్కూరి శ్రావణ్, కుక్కమూడి సురేష్, జలంపల్లి శ్రీనివాస్, జన్ను శ్యామ్, నతన్యలు ,జన్ను శ్రీను, జన్ను కృష్ణ, సామనపల్లి ప్రవీణ్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ ప్రయత్నాలు మానుకోవాలి

**-నాగెల్లి సుదీర్ బాబు,**

**ఇనుగుర్తి గ్రామ మాల మహానాడు అధ్యక్షుడు**

ఇనుగుర్తి, నవంబర్ 01, మేజర్ న్యూస్(సూర్య): భారత రాజ్యాంగానికి విరుద్దమైన ఎస్సీ వర్గీకరణ ప్రయత్నాలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మానుకోవాలని మాల మహనాడు తరుపున చేసే పాదయాత్రకు బయలుదేరిన వారికి మరిపెడ ఆబ్బాయిపాలేంలో ఇనుగుర్తి గ్రామ మాల మహనాడు అధ్యక్షులు నాగెల్లి సుధీర్ ఆధ్వర్యంలో ఇనుగుర్తి ప్రజలు సంఘీభావం తెలిపడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ మాట్లాడుతూ రాజ్యాంగంలో అంటరాని కులాలన్నింటిని కలిపి సమూహంగా చూపుతూ సామాజిక కోణంలో ఆర్టికల్ 341 లో అంబేద్కర్ రిజర్వేషన్లు పొందుపరిచారని,ఆర్థిక కోణాన్ని చూపుతూ మనువాదులంతా ఏకమై దళితులని విభజించాలని చూడడం రాజ్యాంగ స్పూర్తికి విరుద్ధమని,మాలల చరిత్రలో యోధులుగా,రాజులుగా,ఉన్నారని అన్నారు.ఈ చారిత్రక సత్యాన్ని ప్రజాక్షేత్రంలో నిలపడానికి రాజ్యాంగ విరుద్ధమైన ఎస్సీ వర్గీకరణను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల తమ ప్రయత్నాలను మానుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా పాదయాత్రలో మాలలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ పాదయాత్రకు మద్దతుగా ఇనుగుర్తి ప్రజల సంఘీభావం తెలపడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు ప్రధాన కార్యదర్శి యశోద భాస్కర్,జిల్లా అధికార ప్రతినిధి చిట్టిమల్ల మహేష్,జిల్లా ప్రతినిధి పప్పుల వెంకన్న (టీచర్ ),పప్పుల వెంకన్న(108 ),నాగెల్లి బిక్షం,మోటమరి యాకసాయిలు,బోడ్డు అశోక్,నాగెల్లి వెంకన్న,నాగెల్లి రమేష్,బేతమల్ల ఉప్పలయ్య,పప్పుల యాకయ్య,ఎలమద్రి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# డైట్ కాస్మోటిక్ చార్జీల పెంపుపై విద్యార్థుల సంబరాలు



**- సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు**

**- డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు కోసం మంత్రి పొన్నం ప్రత్యేక కృషి**

**- మాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయం**

**- పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో మంచి మార్కులు సాధించి దేశంలో తెలంగాణ ఖ్యాతిని చాటుతాం**

**ఎం జె పి గురుకుల విద్యార్థులు**

కమలాపూర్ నవంబర్ 01 మేజర్ న్యూస్ సూర్య :- చాలీచాలని డైట్, కాస్మోటిక్ చార్జీలతో గురుకులాల్లో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని గతంలో అనేక నిరసనలు వెల్లువెత్తాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత బీసీ వెల్ఫేర్ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన పొన్నం ప్రభాకర్ గురుకులాలపై ప్రత్యేక దృష్టి సారించారు. గురుకులాల్లో విద్యార్థులకు సరైన భోజనం అందుతుందా లేదా అని నిత్యం అధికారులతో సమీక్షలు నిర్వహించారు. విద్యార్థులు సైతం డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కి అనేకమార్లు మొరపెట్టుకున్నారు. వెంటనే మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవ తీసుకుని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క తో మాట్లాడి డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు కై పట్టుబట్టారు. దీంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల్లో చదువుతున్న విద్యార్థుల డైట్, కాస్మోటిక్ చార్జీలు 8 వ తరగతి నుండి 10 వ తరగతి విద్యార్థులకు 1100 రూ,, నుండి 1540 రూ,, కి పెంచుతూ ఇంటర్ నుండి పీజీ చదివే విద్యార్థులకు 1500 నుండి 2100 కి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని హర్షిస్తూ కమలాపూర్ లోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలోని విద్యార్థులు సంబరాలు చేసుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.రవీందర్, ఉపాధ్యాయుల సమక్షంలో కేక్ కట్ ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా గురుకుల విద్యార్థులు మాట్లాడుతూ డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచుతూ నిర్ణయం తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటి నుండి నాణ్యమైన,రుచికరమైన భోజనం అందుతుందని విద్యార్థులు ఆశాభావం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఆశయాల మేరకు పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో మంచి మార్కులు సాధించి తెలంగాణ ఖ్యాతిని దేశానికి చాటుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ మంగ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## నేడే రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలు ప్రారంభం





కేసముద్రం,నవంబర్ 1, మేజర్ న్యూస్ (సూర్య):ఎస్ జీ ఎఫ్ 68వ, రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్, వూషూ క్రీడా పోటీలు నేడు కేసముద్రం స్టేషన్ లోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ప్రారంభం కానున్నాయి.అండర్ 17,19 వయసుగల బాలబాలికల విభాగంలో ఉమ్మడి పది జిల్లాల నుండి క్రీడాకారులు పాల్గొననున్నారు. శనివారం సాయంత్రం ప్రారంభం కానున్న ఈ క్రీడా పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా, మండల ప్రజలు, యువకులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు హాజరై విజయవంతం చేయాలని కార్యనిర్వహకులు, ప్రధానోపాధ్యాయులు బందెల రాజు, బండారు నరేందర్, కొమ్ము రాజేందర్, కొప్పుల శంకర్, చెడుపల్లి ఐలయ్య, నాగనబోయిన వెంకటేశ్వర్లు,ముదిగిరి సదయ్య, సింగారపు ఉపేందర్ తదితరులు కోరారు.

## నాగుర్ల పరామర్శ

### బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



పరకాల రూరల్ నవంబర్ 1 మేజర్ న్యూస్:నడికూడ మండలం నర్సక్క పల్లి గ్రామానికి చెందిన కొడపాక ఐలయ్య ఇటీవల మృతి చెందగా తెలంగాణ రైతు రుణ విమోచన మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు గురువారం ఐలయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ధర్మా రావు, నాగూర్ల సంతోష్, వరికెల కిషన్ రావు, పరికల దేవా రావు, తాళ్లపల్లి రమేష్ మోత్యాల దేవేందర్, మోటే మోహన్ రావు, కోడా పాక స్వామి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### సిఐ ని మర్యాద పూర్వకంగా కలిసిన కార్మిక నాయకులు



వరంగల్ ప్రతినిధి నవంబర్1 మేజర్ న్యూస్(సూర్య)భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు చిలువేరు రాజేందర్ అద్వర్యంలో పలువురు కార్మిక నాయకుల తో కలిసి ఎనుమాముల సిఐ రాఘవేంద్ర ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించారు.ఈ సందర్భంగా కార్మికుల సమస్యల పై పలు విషయాలను చర్చించారు.ఈ కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి బొంకూరి శంకర్ రెడ్డి,అరుణ్, కార్యవర్గ సభ్యులు రసమల్ల కృష్ణ,ఐత సారయ్య,వన్నల రాజు,సురేష్ జిల్లా కార్మిక నాయకులు తదితరులు పాల్గోన్నారు.

# కన్నూరు లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం





### ఎలాంటి పరిస్థితులు ఎదురైన రైతులకు నష్టం కలగొద్దు

### పిఏసిఎస్ డైరెక్టర్ తక్కళ్లపల్లి సత్యనారాయణ రావు

కమలాపూర్ నవంబర్ 01 మేజర్ న్యూస్ సూర్య :హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం కన్నూరు గ్రామంలో ఐకెపి సెంటర్ ను పిఎసిఎస్ డైరెక్టర్ తక్కళ్లపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వరి ధాన్యం కొనుగోలు చేపట్టాలని, కాంట విషయంలో దోషాలు లేకుండా సక్రమంగా తూకం వేయాలన్నారు. గన్ని బ్యాగుల విషయంలో రైతులకు ఇబ్బంది కలగకుండా సరిపడా అందుబాటులో ఉంచుకోవాలని, ఐకెపి సెంటర్ కు ధాన్యం తీసుకువచ్చే రైతుల పేర్లు నమోదు చేసుకుని మ్యాచర్ వచ్చిన ధాన్యాన్ని క్రమ పద్ధతిలో సరైన రీతిలో కొనుగోలు చేయాలని, అలాగే అకాల వర్షాలు సంభవించే అవకాశం ఉన్నందున దానికి తగ్గట్లుగా ముందు జాగ్రత్తగా రైతుల ధాన్యం తడిసి పాడవకుండా కవర్లు అందుబాటులో ఉంచుకోవాలని, ఎలాంటి పరిస్థితులు ఎదురైనప్పటికీ రైతులకు మాత్రం ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని, తగిన సౌకర్యాలు కల్పించాలని ఐకెపి సిబ్బందికి సత్యనారాయణ సూచించారు.

## ఘనంగా ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





### - ఏఐటీయూసి జెండా ఆవిష్కరించిన కొత్తకొండ సాంబయ్య

కమలాపూర్ అక్టోబర్ 31 మేజర్ న్యూస్ సూర్య :- కమలాపూర్ మండల కేంద్రంలో ఏఐటీయూసీ 105 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కమలాపూర్ మండల ఎఐటీయూసి బాధ్యులు కొత్తకొండ సాంబయ్య జెండా ఆవిష్కరించారు. "కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి" ప్రపంచ కార్మికులారా ఏకం కండి" అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి జక్కు రాజు గౌడ్ హాజరై మాట్లాడారు. ఏఐటీయూసీ 105 సంవత్సరాలు కార్మిక, కర్షకుల పక్షాన ఎనలేని పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. దేశ స్వాతంత్రం కోసం ఒంటరిగా ఉద్యమాలు చేసిన ఘనత ఏఐటీయూసీ దని తెలిపారు. అణగారిన వర్గాల కార్మికుల పక్షాన నిలబడి వారి హక్కుల కోసం నిరంతర పోరాటం చేసి సాధించిందన్నారు. నాలుగు కోడ్ ల విధానాన్ని తీసుకువచ్చి ఆదాని,అంబాని లకు రెడ్ కార్పెట్ వేస్తున్న కేంద్ర ప్రభుత్వం పై పోరాటానికి సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కోడ్ ల వల్ల కార్మికుల హక్కులు హరించినట్లె అవుతుందన్నారు. కార్మికుల సంక్షేమ బోర్డు ను కార్పొరేట్ చేతుల్లో పెట్టాలని ప్రధాని నరేంద్ర మోడీ చూస్తున్నారని వెంటనే ఆ ఆలోచనను విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నిర్మల రామ్మూర్తి సిపిఐ సిపిఐ మండల కార్యదర్శి నకిర్త ఓదెలు, ఏఐటీయూసీ మండల నాయకులు గోలి మహేందర్, కొలుగూరి బాలరాజు, రాజు, మల్లయ్య, అనిల్ పాల్గొన్నారు.

## శ్రీనివాస్ కుటుంబానికి స్నేహితుల చేయూత

తొర్రూర్ నవంబర్ 01 మేజర్ న్యూస్ (సూర్య )తొర్రూర్ మండలం నాంచారి మాడుర్ గ్రామం లో నిరుపేద కుటుంబానికి. చెందిన దీకొండ శ్రీనివాస్ కుటుంబానికి, నాంచారి మాడుర్ సహాయ నిధి గ్రూప్ ద్వారా మదూర్ గ్రామ యువత తరుపున శ్రీనివాస్ కుటుంబానికి 76000 ఆర్థిక సహాయం దాతల ఆధారంగా ఇవ్వడం జరిగింది. దీనికి సహవకారించిన గ్రామ యువత మరియు స్నేహితులకు నా యొక్క ధన్యవాదములు అని శ్రీనివాస్ తెలిపినారు.



## మొదలైన వరి పంటల కోతలు కానరాని ధాన్యం కొనుగోలు కేంద్రాలు



ఇనుగుర్తి, నవంబర్ 01, మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామలలో వరి పంటల కోతలు మొదలు పెట్టినప్పటికీ ఇంతవరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో ఉమ్మడి కేసముద్రం బీఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు .ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో వరి పంటల కోతలు మొదలైన ధాన్యం కొనుగోలు కేంద్రాల ఊసేలేదని పంట చేతికి వచ్చిన సమయానికి ఎక్కడ అమ్ముకోవాలో తెలియని పరిస్థితిలో రైతులు అయోమయం అవుతున్నారని,ఎన్నో ఇబ్బందులు పడి బయట అప్పులు తెచ్చుకొని పెట్టుబడులు పెట్టుకొని పండించిన పంట అమ్ముకోవాలి అంటే ఇంత వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రభుత్వంకు రైతుల పైన ఎంత ప్రేమ ఉందొ అర్థం అవుతుందని అన్నారు.ఒకవైపు రుణమాఫీ కాక,రైతు భరోసా డబ్బులు రాక ఇబ్బంది పడుతున్న రైతులకు మరోవైపు ధాన్యం కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో రైతులు మరింత ఇబ్బంది పడుతున్నారని అన్నారు.కాబట్టి సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతు బిడ్డలు పండించిన పంటలను అమ్ముకోవడానికి ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా ప్రభుత్వం చూసుకోవాలని అన్నారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో భాగంగా ప్రతి క్వింటకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలి అని,వర్షం కాలం రైతు భరోసా ఇవ్వను అని చెప్పి పలుమార్లు వాయిదా వేసుకుంటూ వచ్చిన ప్రభుత్వం మరియు ఈ నెల ఆఖరి వరకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి,వ్యవసాయ శాఖ మంత్రి మాట నిలబెట్టుకోవాలని లేకపోతే రైతులు రోడ్లు ఎక్కే పరిస్థితి వస్తుందని అన్నారు.బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు రైతులకు అన్ని వేళ్లాలా అండగా ఉంటుందని ఈ విషయాన్ని మర్చిపోవద్దని అన్నారు.పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది ఏమీ లేదని ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు హామీలను అమలు చేయకపోతే ఎలా అమలు చేయాలో ఎలా చేపించాలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కెసిఆర్ కి బాగా తెలుసు అని రైతులను ఇబ్బంది పెట్టకుండా వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు.

## అమర వీరుల సంస్మరణ సభలను గ్రామ గ్రామాన జరపండి



కొత్తగూడ, నవంబర్ 01 (మేజర్ న్యూస్ (సూర్య) సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం,వరంగల్ ఏరియా కమిటీ ముద్రించిన వాల్ పోస్టర్స్ ను శుక్రవారం నాడు కొత్త గూడ మండల కేంద్రంలో ఉన్న పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఇడంపాక శ్రీశైలం. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కొత్తగూడ సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి మాట్లాడుతూ,భూమికోసం భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం విప్లవోద్యమంలో అమరులైన వీరులకు జోహార్లు అర్పిస్తూ నవంబర్ 01 నుండి 09 వరకు అమరవీరుల సభలను సమావేశాలను గ్రామ గ్రామాన విస్తృతంగాజరపాలని వారుపిలుపునివ్వడంజరిగింది. దోపిడీ అసమానతలు లేని సమ సమాజం కోసం అహర్నిశలు శ్రమించి వారి చివరి శ్వాస వరకు పీడిత ప్రజల పక్షాన నిలబడి పోరాడిన అమరుల ఆశయ సాధనకై పోరాడాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కమిటీ నాయకులు బుర్కా బుచ్చి రాములు, పసునూరి రాజమల్లు, మద్దెల వెంకటేష్, విజయ, బంగారి లక్ష్మణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ ప్రోగ్రాం ను ప్రారంభించిన డిపో మేనేజర్ పద్మావతి



తొర్రూర్ నవంబర్ 01 మేజర్ న్యూస్ (సూర్య )టి ఎస్ ఆర్టీసీ తొర్రూర్ డిపోలో పనిచేస్తున్న డ్రైవర్లు కండక్టర్లు, సిబ్బంది వారి కుటుంబ సభ్యులు ఆరోగ్య పరిరక్షణ కోసం శుక్రవారం నిష్ణాతులైన డాక్టర్ల పర్యవేక్షణలో గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ స్పాస్ ప్రోగ్రాం ను టిఎస్ఆర్టిసి తొర్రూర్ డిపో ఆవరణలో డిపో మేనేజర్ వి పద్మావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఎస్ఆర్టిసి తొర్రూర్ డిపోలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి తమ భార్యాభర్తలను తీసుకొని వచ్చి వివిధ రకాల టెస్టులను చేయించుకొని మీ ఆరోగ్యాన్ని మీ జీవిత భాగస్వామిల ఆరోగ్యాన్ని పరిరక్షించుకునేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న డ్రైవర్లు కండక్టర్లు, సిబ్బంది తదితరులను కోరారు. ఈ కార్యక్రమలో ఎమ్ ఎఫ్ విజయ్ కుమార్,ఏ ఎమ్ ఎఫ్ సమద్,ఎస్ టి ఐ రజిత,ఎలా ఎచ్ గోపాలరెడ్డి హెల్త్ వాలంటీర్లు ఎమ్ , సతీష్, ఉమా, ఏ డి సి లు మెకానిక్ లు శ్రామిక్ లు పాల్గొన్నారు.



## ఇందిరా గాంధీ సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు మరువలేనివి





### వరంగల్ గ్రేటర్ మాజీ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి

వరంగల్ ప్రతినిధి నవంబర్1 మెజర్ న్యూస్ (సూర్య)భారత దేశ మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ సేవలు మరువలేనివని వరంగల్ గ్రేటర్ మాజీ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి అన్నారు. స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా కాశిబుగ్గలోని ఇందిరమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు ఘనంగా నివాళులు అర్పించారు. తధనంతరం వెంకట్రామ జంక్షన్ లో స్వర్గీయ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఇందిరా గాంధీ మహిళా శక్తికి మార్గదర్శిగా బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ఎన్నో చట్టాలను తెచ్చి వారికీ బాటలు వేసిన ఘనత ఆమెకే దక్కిందన్నారు. మొదటిసారి బ్యాంకులను జాతీయం చేసి పేదలందరికీ భూ పంపిణీ చేసి అనేక సంస్కరణలు చేపట్టారు.గరీబీ హటావో అనే నినాదంతో దేశప్రజలని ఉత్తేజపరిచిందిపేదరికాన్ని నిర్మూలించడానికి ఇరవై సూత్రాల పథకాన్ని రూపొందించింది. పేదలకు భూ పంపిణీ, రాజ భరణాల రద్దు చేసింది లాంటి విప్లవాత్మక సంస్కరణలు చెపట్టారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం దేశంలో ఏర్పడ్డ నిశ్చితిని, అనైక్యతను దేశ విభజన అనంతరం అనేక ప్రాంతాలలో జరిగిన అల్లర్లను చాకచక్యంతో అణచివేశాడు. ప్రముఖ స్వాతంత్ర్య యోధుడిగానే కాకుండా స్వాతంత్ర్యానంతరం సంస్థానాలు భారతదేశములో విలీనం కావడానికి గట్టి కృషిచేసి సఫలుడై ప్రముఖుడిగా పేరు పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక ప్రసాద్, కుమ్మర్ శేఖర్ కూచన్న రవీందర్, సోలా విజయ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వ శిలాఫలకాలు మార్చుతారా?



దామెర:సూర్య(మేజర్ న్యూస్) దామెర మండలం సింగరాజుపల్లి గ్రామం నుండి హరిచంద్ర నాయక్ తండా వరకు మూడు కోట్ల నాలుగు లక్షలతో ఎస్టి ఎస్ డి ఎఫ్ నిధులనుండి గత ప్రభుత్వంలో అప్పటి పరకాలఎమ్మెల్యే గా ఉన్న ధర్మారెడ్డి మంజూరు చేయించిన నిధులను కొత్త శిలాఫలకం వేసి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నిధులు తీసుకొచ్చినట్టుగా చెప్పుకోవడం ఏంటని బిఆర్ఎస్ దామెర మండల అధ్యక్షుడు గండు రాము,దామెర మాజీ వైస్ ఎంపీపీ జాకీర్అలీసంయుక్తంగానిరసన వ్యక్తం చేశారు.ఒక అధికారిక శిలాఫలకం ఉండగా మరొకటి ఏర్పాటు చేయటం ఏంటని ప్రభుత్వాన్ని,అప్పటి ప్రజాప్రతినిధులను, అగౌరవపరచడం కాదా అని,అధికారులకు ఈ విషయం తెలియదా అని పత్రికా విలేకరుల సమావేశంలో ప్రశ్నించారు.సింగరాజుపల్లి, వెంకటాపూర్, ల్యాదేళ్ల ,హరిచంద్రనాయక్ తండా గ్రామాల రైతుల కోరిక మేరకు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ని ఒప్పించి జీఒనె%శీ%244,తేదీ5-9-2023 ఎస్టి ఎస్ డిఎఫ్ ద్వారా మూడు కోట్ల నాలుగు లక్షల నిధులు మంజూరు చేయిస్తే అప్పటి అధికారులు,ప్రజలు,అప్పటి ప్రజా ప్రతినిధుల సమక్షంలో శంకుస్థాపన చేసిన శిలాఫలకం పక్కనే మరో శిలాఫలకంవేసి ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి కొత్తగా తీసుకువచ్చిన నిధులుగా ప్రజలకు చెప్పుకోవడం ఏమిటని,అదనపు పనులు ఏమీ లేకుండాపాత పనికే మళ్ళీ శంకుస్థాపన చేయడం విడ్డూరంగా ఉంది అన్నారు ఇది ప్రజలను మోసం చేయడమే అవుతుందనిఅన్నారు.ఈ కార్యక్రమంలో దామెర మండలపార్టీ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు

# దేశంలో తొలి సారి సమగ్ర కుల సర్వే జరిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది



## నవంబర్ 6 తేది నుంచి కుల గణన

## రాష్ట్రంలో సమగ్ర సర్వేకు అందరూ సహకరించాలి

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ధర్మసాగర్ నవంబర్ 1 (మేజర్ న్యూస్)రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ధర్మసాగర్ మండల కేంద్రంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని అన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు. ధాన్యం ఏ గ్రేడ్ 2,320, బీ గ్రేడ్ 2,300, సన్నరకానికి అదనంగా 500 బోనస్ చెల్లిస్తామన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులకు 2 లక్షలు ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి గారికే దక్కుతోందన్నారు. గత ప్రభుత్వాలు ప్రభుత్వపరంగా రావాల్సిన సబ్సిడీలను అందించలేదని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 7 లక్షల కోట్లు అప్పు చేసి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దివాలా తీయించిందన్నారు. ఓ వైపు బీఆర్ ఎస్ చేసిన అప్పులకు వడ్డీలు కడుతూనే, మరో వైపు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారని స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే 23 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల రుణమాఫీ చేసిందన్నారు. డిసెంబర్ లో 31 వేల కోట్ల పంట రుణాలు మాఫీ చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారన్నారు. రైతులు కూడా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకోవాలని కోరారు. 2 లక్షల పైన పంట రుణాలు తీసుకున్న వారికి, రెండు లక్షల వరకు రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, దానికి కావలసిన మార్గదర్శకాలు కూడా ప్రభుత్వం త్వరలో విడుదల చేస్తుందన్నారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.దేశంలో ఎక్కడా కూడా కుల గణన జరగలేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రాష్ట్రంలోని అన్ని వర్గానికి న్యాయం జరగాలనే అలోచనతో కుల గణన చేయాలని చారిత్రక నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. నవంబర్ 6వ తేది నుండి తెలంగాణ రాష్ట్రంలో కుల గణన జరగబోతుందని పేర్కొన్నారు. సామాజిక, రాజకీయ, ఆర్థిక, విద్య, ఉపాది ఇలా అనేక రంగాల పై సర్వే జరుగుతుందని తెలిపారు . రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏ వర్గాలకు చెందాలనే అంశాలు సర్వే ప్రకారం నిర్ధారణ చేయబడుతుందని తెలిపారు. ఈ సమగ్ర సర్వేకు అందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ గుండ్రెడ్డి. రాజేశ్వర్ రెడ్డి, వైస్ చైర్మన్ యాదకుమార్, పి ఎ సి ఎస్ సీఈఓ పింగిలి రాజిరెడ్డి ఎంపీడీవో అనిల్ కుమార్, ఎమ్మార్వో సదానందం పిఎసిఎస్ డైరెక్టర్లు పొట్లపల్లి కృష్ణారావు, రాజేందర్ కనకరాజు, రాజయ్య ,వీరేశం రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో నవంబర్ 2, 4 తేదీలలో ఆలయ ఎనిమిదవ వార్షికోత్సవ వేడుకలు



తొర్రూర్ నవంబర్ 02 మేజర్ న్యూస్, (సూర్య )తొర్రూర్ పట్టణ కేంద్రంలోనిమహబూబాబాద్ రోడ్డు లో గల హరి హర క్షేత్రం శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆలయ ఎనిమిదవ వార్షికోత్సవ వేడుకలను ఈనెల 2, 4 తేదీ లలో ఘనంగా నిర్వహించనున్నట్లు హరిహర క్షేత్రం అయ్యప్ప స్వామి దేవాలయం తాంత్రి వర్యులు, రంజిత్ పొట్టి (కేరళ ) అయ్యప్ప స్వామి దేవాలయ నిర్వహణ కమిటీ తొర్రూరు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయంలో స్వామివారికి గణపతి హోమం కలశాభిషేకం, విశేష అభిషేకాలు, పుష్పాలంకరణ కార్యక్రమాలు దేవాలయ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించబడతాయని అన్నారు.ఈ కార్యక్రమానికి ఆలయ ట్రస్ట్ సభ్యులు, అయ్యప్ప మాలదారులు, భక్తులు అందరూ అధిక సంఖ్యలో ఆహ్వానితులుగా హాజరై స్వామివారి కృపకు పాత్రులై విజయవంతం చేయాలని కోరారు.

## డి.ఎస్.పి మొదటి ప్లీనరీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



ధర్మసాగర్ నవంబర్ 1 (మేజర్ న్యూస్)బీ నవంబర్ మూడవ తేదీన హైదరాబాద్లో నిర్వహించిన మొదటి పీనది కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కోశాధికారి కొట్టే యోసేపు కోరారు. ధర్మసాగర్ మండల కేంద్రంలో శుక్రవారం అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత శక్తి ప్రోగ్రాం మొదటి ప్లీనరీ కరపత్రాలను రాష్ట్ర పార్టీ ఆదేశానుసారంగా ఆవిష్కరించి, మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో 90% బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల ఉన్నారని తెలిపారు. వీరంతా ఐక్యంగా ఉంటే రాజ్యాధికారం చేతులకు వస్తుందని అన్నారు. సామాజిక చైతన్యం కోసం ఎస ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల రాజ్యాధికారం కోసం పనిచేస్తున్న ఏకైక పార్టీ డిఎస్పి అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు స్వామి, జిల్లా నాయకులు మాదాసి కుమారస్వామి, మండల కార్యదర్శి కొట్టే బిక్షపతి పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



ధర్మసాగర్ నవంబర్ 1 (మేజర్ న్యూస్)బీ ధర్మసాగర్ మండలం నారాయణరెడ్డి గ్రామానికి చెందిన ఒక శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని శుక్రవారం స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరామర్శించారు. కుటుంబ సభ్యులను అన్ని రకాలుగా ఆదుకుంటానని ఆయన హామీ ఇచ్చారు శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి



## మండల విద్యాశాఖ అధికారి మహంకాళి బుచ్చయ్య

తొర్రూరు నవంబర్ 01 మేజర్ న్యూస్ (సూర్య )ప్రతి విద్యార్థి తరగతి స్థాయి నుంచే సైన్స్ పట్ల అవగాహన కలిగి శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలనికోవాలని తొర్రూరు మండల విద్యాశాఖ అధికారి మహంకాళి బుచ్చయ్య అన్నారు. జనవిజ్ఞాన వేదిక తొర్రూరు మండల కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి రమేష్ గౌడ్ అధ్యక్షతన జన విజ్ఞాన వేదిక మండల శాఖ గౌరవ అధ్యక్షులు, జిల్లా ఉపాధ్యక్షులు రాయిపల్లి యాకయ్య సమన్వయంతో చెకుముకి టాలెంట్ టెస్ట్ గోడపత్రికను స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జెల్లా లక్ష్మీ నారాయణ,సిడబ్ల్యూసి జిల్లా చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి తో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులలో పరిశీలన,ప్రశ్న,అధ్యయనం, హేతుబద్ధ ఆలోచనలు, వివేచన విచక్షణ శక్తి,పరిశోధన శక్తి,మరియు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం చెకుముకి పరీక్ష నిర్వహిస్తున్నామన్నారు.ప్రతి పాఠశాలలో విద్యార్థులందరికీ జనవిజ్ఞాన వేదిక ద్వారా వెలువడేటువంటి చెకుముకి పత్రికను చదివి శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని కోరారు.8,9,10 వ తరగతి విద్యార్థులకు చెకుముకి పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ పరీక్షలో ఆయా తరగతిలోని విద్యార్థులందరూ పాల్గొనేటట్లుగా ప్రోత్సహించాలని కోరారు.తొర్రూరు మండల అధ్యక్షులు తాళ్లపల్లి రమేష్ గౌడ్ మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ప్రజల కోసం సైన్స్ ప్రగతి కోసం సైన్స్, సావాలమ్మ కోసం సైన్స్ విద్యార్థుల్లో శాస్త్రీయ పరిజ్ఞానం పెంపొందించడానికి విశేషంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. పాఠశాల స్థాయిలో విద్యార్థుల్లో ఫ్రెండ్స్ పై అవగాహన పెంపొందించడానికి పత్రికను అన్ని పాఠశాలలో విద్యార్థుల చేత చదివించడానికి మా సభ్యులందరికీ సహకారంతో ముందుకు పోతామని అన్నారు. ఈ చెకుముకి పరీక్ష పాఠశాల స్థాయిలో నవంబర్ 7న మండల స్థాయి, నవంబర్ 21న జిల్లాస్థాయి,నవంబర్ 28 రాష్ట్రస్థాయిలో డిసెంబర్ 13 14 15 తేదీలలో నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కంటాయపాలెం హెచ్ఎం,జెవివి సలహాదారులు తండ ప్రభాకర్, జెవివి ప్రధాన కార్యదర్శి కోటగిరి కుమార్ గౌడ్, కోశాధికారి ఎద్దు వెంకన్న, చెకుముకి కన్వీనర్ పులి ముత్తులింగం,జెవివి బాధ్యులు పెరుమాళ్ళ రమేష్,కుమార్ స్వామి, బ్రహ్మానందరెడ్డి,శ్రీధర్ రెడ్డి లింగమూర్తి,చిరగాని రమేష్, సమతా, కన్వీనర్లు జ్యోతి, రేణుక, దేవి, కవి రాజ్ ఎల్ల గౌడ్, శ్యాంసుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఘటన పోరాటాలను ముందుకు తీసుకుపోవడమే నిజమైన విప్లవం







**భూమి కోసం భుక్తి కోసం దేశ విముక్తి కోసం**

**నేలకొరిగిన వీరులెందరో**

**వీరుల పోరాటాలను స్ఫూర్తిగా తీసుకోవాలి**

**కామ్రేడ్ దొరన్న బాటలో ప్రజా ఉద్యమాలు చేయాలి..**

**సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ..**

బయ్యారం నవంబర్ 01 మేజర్ న్యూస్ (సూర్య): భూమికోసం. భుక్తి కోసం. దేశ విముక్తి కోసం భారత విప్లవోద్యమంలో అసువులు బాసిన అమరవీరులకు అరుణ అరుణ జోహార్లు అర్పిస్తూ నవంబర్ఒకటి నుండి తొమ్మిది వరకు అమరవీరుల సంస్మరణ సభలు నిర్వహించుటలో భాగంగా ఈరోజు ఉదయం వెంకట్రాంపురంలో కామ్రేడ్ దొరన్న సంస్మరణసభ నిర్వహించడం జరిగింది. ముందుగా దొరన్న స్మారక భవన్ పై కామ్రేడ్ దొరన్న కుమార్తెలైన కామ్రేడ్ కళావతి. కామ్రేడ్ లైలా జండా ఆవిష్కరించగా. అమరులు కామ్రేడ్స్ కొడుకు గంటి యాకన్న. అంగోత్ ఈరియ.ఆంగోత్ బాల్యాల స్మారక స్తూపం పై సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బయ్యారం సబ్ డివిజనల్ కమిటీ నాయకులు కామ్రేడ్ రామచంద్రుల మురళి జెండా ఆవిష్కరించగా. అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి కామ్రేడ్ నందగిరి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ గౌని ఐలయ్య. జిల్లా కార్యదర్శి బండారు ఐలయ్య మాట్లాడుతూ సిపిఐ. సిపిఎం రెవిజినిస్టు విధానాలను వ్యతిరేకిస్తూ విప్లవ కారుల నాయకత్వంలో 1969 లో సిపిఐ ఎంఎల్ పార్టీగా ఆవిర్భవించి. కామ్రేడ్స్ చండ్ర పుల్లారెడ్డి.తరిమెల నాగిరెడ్డి సత్యనారాయణ సింగ్. దేవులపల్లి వెంకటేశ్వరరావు. కొల్లా వెంకయ్య. పోట్ల రామ నరసయ్య. నీలం రామచంద్రయ్య మాదాల నారాయణస్వామి. రవన్న. బాటన్న.దొరన్న. పైలా వాసుదేవరావు తదితరుల నాయకత్వంలో దీర్ఘకాలిక ప్రజాయుద్ధపందమార్గమే ఈ దేశంలో దోపిడీ. పీడన అణిచివేత. అసమానతలు లేనినవ సమాజ నిర్మాణానికి రైన మార్గమని చాటి చెప్పి ప్రతిఘటన పోరాట పందా చేపట్టి గోదావరి లోయ ప్రాంతంలో అనేక ప్రజా ఉద్యమాల్ని నిర్మించి. జాగిరి దారి.జమీందారీ. పటేల్. పట్వారి. భూస్వాముల. పెత్తందారుల దోపిడి. దౌర్జన్యాలను అరికట్టి లక్షలాది ఎకరాల భూములను భూమిలేని పేదలకు పంచి పెట్టారని వారన్నారు. నేడు దేశంలో హిందుత్వ మతోన్మాదం ఆదివాసీల పైన. దళితులు .మైనార్టీ ప్రజల పైన దాడులు దౌర్జన్యాలు కొనసాగిస్తూ అది వాసి ప్రాంతాల్లో ఉన్న కనీసంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టడానికి ఆదివాసీలను అడవుల నుండి వెళ్ళగొట్టడానికి మారణ హెూమాన్ని సృష్టిస్తుందని వారన్నారు. ఇలాంటి స్థితిలో విప్లవకారులుఐక్యంగా సమరశీల.ప్రతిఘటన పోరాటాలు నిర్వహించాల్సినఅవసరం ఉందని వారు నొక్కి చెప్పారు. అలాంటి పోరాటాలు నిర్వహించినప్పుడు మాత్రమే విప్లవోద్యమ అమరవీరులకు నిజమైన నివాళు లర్పించిన వారమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో తోకల వెంకన్న . గుడి బోయిన రమేష్. నందగిరి సత్యం. బొల్లం సోమక్క. దొడ్డి తిరుమలేష్ .కొండ సాయమ్మ ఆంగోతు మంగ్య . తేజావత్ రామచంద్రు .హుస్సేన్. అజ్మీర తేజ తూముల నరసింహారావు. వల్లాల బిక్షం. దారావత్ మంగల్ దిడ్డి చంద్రయ్య. లింగయ్య తదితరులు పాల్గొన్నారు...

# యూనిటీ వాకర్స్ తొర్రూరు వారి ఆధ్వర్యంలో టీ షర్ట్ ఆవిష్కరణ



**ముఖ్య అతిథిగా తొర్రూర్ డాక్టర్ విజయకుమార్**

తొర్రూర్ నవంబర్ 01మేజర్ న్యూస్ (సూర్య )తొర్రూర్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలోని శుక్రవారం యూనిటీ వాకర్స తొర్రూర్ వారి ఆధ్వర్యంలో టీ షర్ట్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తొర్రూర్ డాక్టర్ విజయకుమార్ పాల్గొని ఆయన చేతుల మీదుగా టీ షర్ట్ ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ రోజుల్లో వ్యాయామం ఎంతో అవసరం దీంతోపాటు ఉదయం స్నేహితులతో కలిసి నడవడం వల్ల ఒత్తిడిని కూడా తట్టుకోగల శక్తిని అధిగమించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆనందకరమైన జీవితం అవసరమని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో యూనిటీ వాకర్స్ సొసైటీ ప్రెసిడెంట్ గుర్రం వెంకన్న, ప్రధాన కార్యదర్శి బొమ్మగాని రాంబాబు, కోశాధికారి బేతమల్ల యాకన్న, కమిటీ బాధ్యులు చీకటి వీరస్వామి, రంజాన్, లింగరాజు, ఐలయ్య, వెంకన్న, రామ్మూర్తి, రవీందర్, తదితరులు పాల్గొన్నారు

## కులం పేరుతో దళితుడిని దూషించిన వ్యక్తి -పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసిన బాధితుడు

మంగపేట, నవంబర్ 01, సూర్య(మేజర్ న్యూస్):ములుగు జిల్లా మంగపేట మండలంలో కులం పేరుతో దళిత వ్యక్తిని దూషించిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. మండలంలోని రమనక్కపేట గ్రామానికి చెందిన మంచాల నాగేంద్ర కుమార్ అనే దళితుడిపై అగ్ర కులానికి చెందిన సంతోష్ అనే వ్యక్తి కులం పేరుతో దూషించడంతో పోలీసు స్టేషన్లో పిర్యాదు చేసినట్టు బాధితుడు తెలిపారు. రోజులు మారుతున్న దళితులను కులం పేరుతో దూషించడం పై దళిత సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

## సందడిగా దీపావళి సంబరాలు



తొర్రూరు నవంబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య ) తొర్రూర్ మండల వ్యాప్తంగా కోలాహలంగా దీపావళి వేడుకలు జరిగాయి. పర్వదినాన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇంటిల్లిపాది ఒక్కచోట చేరి ఉత్సాహంగా టపాసులు పేల్చారు. దివ్వెల వెలుగుల్లో లోగిళ్లు మెరిశాయి.దీప కాంతుల వెలుగుల్లో తొర్రూర్ పట్టణం గ్రామాలు కళకళలాడాయి.పండుగను పురష్కరించుకొని మహిళలు తమ తమ ఇంటి ముందు రంగు రంగుల ముగ్గులు వేశారు.వ్యాపార, వాణిజ్య సంస్థల సము దాయాల్లో భక్తిశ్రద్ధలతో లక్ష్మీ పూజలు నిర్వహించారు.దీపావళిని పురస్కరించుకొని మండలవాసులు ఆయా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

## డి మార్ట్ లో లక్కీడ్రా ఎంపిక చేసిన ఎస్సై రమేష్ బాబు



నెల్లి కుదురు నవంబర్ 1 మేజర్ న్యూస్(సూర్య) మండల కేంద్రంలోని మహాదేవ డిమార్ట్ యాజమాన్యం దీపావళి పండుగ సందర్భంగా నిర్వహించినలక్కీ డ్రానుశుక్రవారంఎస్సై రమేష్ బాబు,ప్రముఖ పారిశ్రామికవేత్త వేములబాబ్జి చేతులమీదుగావిజేతలను ఎంపిక చేశారు.అనంతరండీమార్ట్ యాజమాన్యంతో కలిసి వారు మాట్లాడుతూరాయల కొత్తపల్లి గ్రామానికి చెందిన టి శృతిమొదటి విజేతగానిలిచి టీవీని గెలుచుకున్నారని,మండల కేంద్రానికి చెందినరెండో బహుమతి ఎల్ ఆదిత్య గోల్డ్ కాయిన్,నైనాలకు చెందినఆకులనాందేల్ సిల్వర్ కాయిన్,బ్రాహ్మణ కొత్త పెల్లికి చెందినజెల్లా ఉపేందర్ సిల్వర్ కాయిన్,మండల కేంద్రానికి చెందిన బి సోనీకుక్కర్ని గెలుచుకున్నట్లు తెలిపారు.డి మార్ట్ ప్రజలకు ఇచ్చే ప్రోత్సాహం చూసిఎస్సై అభినందించారు.డి మార్ట్ సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలోసాబిన్,రాజు,నగేష్ లక్ష్మీనారాయణ, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## శంకర్ నాయక్ ను కలిసి శుభాకాంక్షలు

## తెలిపినబత్తిని అనిల్ గౌడ్



నెల్లి కుదురునవంబర్ 1 మేజర్ న్యూస్(సూర్య) దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొనివరంగల్ లోనిమాజీ ఎమ్మెల్యేశంకర్ నాయక్ నివాసంలో మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడుబత్తిని అనిల్ గౌడ్ శుక్రవారం శంకర్ నాయక్ ని కలిసిదీపావళి శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు తినిపించారు.అనంతరం వారి ఆశీర్వాదం తీసుకున్నారు.శంకర్ నాయక్ మాట్లాడుతూప్రజలందరూ సుఖ సంతోషాలతోఉండాలని,ప్రతి ఒక్కరికి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.శంకర్ నాయక్ ని కలిసిన వారిలోగడ్డల రాము తదితరులు ఉన్నారు.

### బిఆర్ ఎస్ నాయకునికి మాతృ వియోగం

### పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్.



కురవి నవంబర్ 1 మేజర్ న్యూస్ (సూర్య):కురవి మండలం అయ్యగారిపల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు గొళ్ళమూడి శ్రీనివాస్ మాతృ మూర్తి గోవిందమ్మ గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు.విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ శుక్రవారం వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరంవారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రెడ్యా వెంట స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### బి ఆర్ ఎస్ నాయకుని మృతి

### నివాళులర్పించిన నాయకులు

కురవి నవంబర్ 1 మేజర్ న్యూస్ (సూర్య)కురవి గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు కానిగంటి రాజు అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న డోర్నకల్ మాజీఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్, కాంగ్రెస్ రాష్ట్రనాయకులు దివంగత నూకల నరేష్ రెడ్డి తనయుడు నూకల అభినవ్ రెడ్డి , సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి లు వారి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజలతో కలిసి పని చేసినప్పుడే

### అధికారులకు గుర్తింపు,

### ఏడిఈ దేవేందర్ నాయక్




శాయంపేట, నవంబర్ 1, ( సూర్య మూవీస్) : ప్రజలతో కలిసి పనిచేసినప్పుడే అధికారులకు తగిన గుర్తింపు లభిస్తుందని ఎన్పీడీసీఎల్ ఏడిఈ జె. దేవేందర్ నాయక్ అన్నారు. శాయంపేట మండలంలోని విద్యుత్ శాఖలో లైన్ ఇన్స్పెక్టర్గా పనిచేస్తున్న బోడ జయేందర్ ఉద్యోగ విరమణ సన్మాన సభ గురువారం శాయంపేట విద్యుత్ శాఖ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. లైన్ ఇనిస్పెక్టర్ దంపతులను పూలమాలలు, శాలువా, మెమెంటోలతో సత్కరించారు. ఇటీవల బదిలీపై వెళ్లిన లైన్మెన్ లు సంతోష్, రాములను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఈ చందులాల్, సబ్ ఇంజనీర్ మాస్ చొక్కారావు, లైన్మెన్లు సోమ్లా నాయక్, సంపత్, అసిస్టెంట్ లైన్మెన్ సాగర్, శ్రీకాంత్, విష్ణు, స్వామి, రాజు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ



కేసముద్రం, నవంబర్ 1, మేజర్ న్యూస్ (సూర్య):నవంబర్ 5,6,7వ,తేదీలలో కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ సమావేశాల సందర్భంగా 2024 నవంబర్ 7వ,తేదీన ప్రస్తుత రాజకీయ పరిస్థితులు- మతోన్మాద ఫాసిస్టు కార్పొరేట్ శక్తులప్రమాదం-వామపక్ష కమ్యూనిస్టు శక్తుల కర్తవ్యం అనే అంశంపై హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించు సెమినార్ ను విజయవంతం చేయాలని కోరుతూ అందుకు సంబంధించిన వాల్ పోస్టర్లను శుక్రవారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎం సిపిఐయు పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ...అక్టోబర్ విప్లవ వార్షికోత్సవ సందర్భంగా నవంబర్ 5,6 7వ,తేదీలలో మూడు రోజులపాటు ఎంసిపిఐ యు ఆర్ఎంపిఐ ల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పడిన కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ (సీసీసీ) సమావేశాలను హైదరాబాద్ బాగ్ లింగంపల్లి లో ఓంకార్ భవన్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నవంబర్ 7వ, తేదీన జరిగే జాతీయ సదస్సుకు ఆర్ఎంపిఐ చైర్మన్ కే.గంగాధరన్, ప్రధాన కార్యదర్శి మంగత్ రామ్ పాస్లా,ఎంసిపిఐ యు ఆల్ ఇండియా కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్, ఎంసిపిఐయు పొలిట్ బ్యూరో సభ్యులు కిరణ్ జిత్ సింగ్ షేకాన్, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ప్రధాన కార్యదర్శి సాదినేని వెంకటేశ్వరరావు, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య గౌరవ అధ్యక్షురాలు విమలక్క, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కమిటీ సభ్యులు వేములపల్లి వెంకట్రామయ్య, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు గుర్రం విజయ్ కుమార్, సిపిఐ ఎంఎల్ కేంద్ర కమిటీ సభ్యులు జె.జానకి రాములు,ఎస్ యు సి ఐ(సి) నాయకులు గోవింద రాజులు తదితరులు పాల్గొంటున్నారని కంచ వెంకన్న తెలిపారు.ఈ యొక్క జాతీయ సదస్సును విజయవంతం చేయుటకు వామపక్ష మేధావులు, విద్యావంతులు, ప్రజాతంత్ర వాదులు యువత, విద్యార్థి, రైతు,కార్మిక సకల వర్గాలు భారీ సంఖ్యలో హాజరై జాతీయ సదస్సును జయప్రదం చేయాలని కంచ వెంకన్న విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారిలో సీతారాములు,దరావత రమేష్,రాజు ఉన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన గండ్ర



శాయంపేట,నవంబర్ 1,( సూర్య న్యూస్) : మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన ఊకంటి రాజిరెడ్డి, బిల్లా శ్రీనివాస్, లోకలబోయిన మల్లయ్య అనారోగ్యాలతో బాధపడుతూ ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ మాజీ జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి గురువారం సందర్శించి వారి చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం మండలంలోని ప్రగతి సింగారం మాజీ సర్పంచ్ పోతు సుమలత రమణారెడ్డి దంపతులు ఇటీవల నూతన గృహప్రవేశం చేయగా గండ్ర దంపతులు సందర్శించి శుభాకాంక్షలు తెలియజేసి, పట్టు వస్త్రాలను బహుకరించారు. వారి వెంట మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, నాయకులు చిట్టిరెడ్డి జైపాల్ రెడ్డి, గాజె రాజేందర్, పసుల ప్రవీణ్, మాందాడి రాజు, రూపురెడ్డి రాజిరెడ్డి, సమ్మిరెడ్డి, రామరాజు, మోహన్, కరన్ బాబు పాల్గొన్నారు.

# మండల మున్నూరు కాపు సంఘం కమిటీ ఎన్నిక



శాయంపేట,నవంబరు 1,( సూర్య న్యూస్) : శాయంపేట మండల మున్నూరు కాపు సంఘం మండల కమిటీని గురువారం సంగం రాష్ట్ర రైతు ఆర్గనైజేషన్ సెక్రటరీ దామరకొండ కొమురయ్య ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా జక్కుల రఘు, ఉపాధ్యక్షులుగా జంగిలి రవీందర్, నూనె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా అడువ ప్రభాకర్, కార్యదర్శిగా కోల శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా చందా విజయేందర్, కోశాధికారిగా మాడిశెట్టి చిరంజీవి, సీనియర్ సలహాదారులుగా చింతల భాస్కర్, యూత్ అధ్యక్షులుగా శ్రీరాముల అనిల్, కోల లక్ష్మణ్, సలహాదారులుగా మోతె వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులుగా జక్కుల సంపత్, శ్రీరాముల మహేందర్, రైతు నాయకులు పల్లె మొగిలి, గాజ మల్లయ్య, కూతురు మల్లయ్య, ధనంజయ, సాంబరావు, సంతోష్, వెంకటేశ్వర్లు లను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు

# ఘనంగా సయ్యద్ చాంద్ పాషా పుట్టిన రోజు వేడుకలు



### మెగా పవర్ యువసేన గౌరవ అధ్యక్షులు చాంద్ పాషా

తొర్రూర్ నవంబర్ 02 మేజర్ న్యూస్ (సూర్య)తొర్రూర్ పట్టణానికి చెందిన మెగా పవర్ యువసేన గౌరవ అధ్యక్షులు చాంద్ పాషా పుట్టినరోజు సందర్భంగా స్థానిక ఏషియన్ రామకృష్ణ థియేటర్ నందు కేక్ కట్ చేసి పాషా కు శాలువ కప్పి సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెగా పవర్ యువసేన గౌరవ సలహా దారులు అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యువసేన సభ్యులు పల్లెర్ల రమేష్ కొండ్లే ఉమేష్,జక్కుల శంకర్ ప్రసాద్,గట్ల సతీష్, మహమ్మద్ మాలిక్, వేర్పుల మహేందర్,ఒరుగంటి ప్రవీణ్,దేవరకొండ భరత్, పల్లెర్ల వినీత్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల అభ్యున్నతికి పాటుపడిన మహోన్నత వ్యక్తి ఇందిరాగాంధీ

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



శాయంపేట, నవంబర్ 1, ( సూర్య న్యూస్) : పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడిన మహోన్నత వ్యక్తి ఇందరా గాంధీ అని, పేదల కోసం 20 సూత్రాల పథకాన్ని ప్రవేశపెట్టి, ప్రపంచ దేశాల అగ్ర నాయకుల మన్నలను పొందిన ఉక్కు మహిళ మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో ఇందిరాగాంధీ 40వ వర్ధంతి వేడుకలను గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జి ఎస్ ఆర్ పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్యాంకులను జాతీయం చేసి పేద ప్రజలకు బ్యాంకింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొని వచ్చిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆమె ఆశయాలను కొనసాగించి, బడుగు బలహీన వర్గాల కోసం పాటుపడాలని విజ్ఞప్తి చేశారు. మన దేశ కీర్తిని ప్రపంచంలో చాటి చెప్పిన గొప్ప మహిళా అని, వారి రాజకీయ, వ్యక్తిగత జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని శక్తివంతమైన నాయకురాలిగా దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని గుర్తు చేశారు. ఆమె అందించిన సేవలు నాటితరం నాయకులకే కాకుండా, నేటితరం నాయకులకు సైతం స్ఫూర్తిదాయకమనీ అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారెపల్లి రవీందర్, డైరెక్టర్ వైద్యుల వెంకటరాజిరెడ్డి, పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు దుబాసి కృష్ణమూర్తి, చిందం రవి, మార్కండేయ, శాంత, రవి, ఐలయ్య, రాజేందర్, కట్టయ్య, రాజు, రవిపాల్, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు వార్త రాస్తేనే స్పందిస్తారా



**-ఏపిపిసి నిధులు మంజూరు చేయాలి**

**-అప్పులు తెచ్చి అభివృద్ధి పనులు చేసాం**

**-మండలం మహిళ సంఘం విఓ అధ్యక్షులు**

ఖానాపూరం నవంబర్ 01,సూర్య మేజర్ న్యూస్ ఖానాపూరం మండలంలో సూర్య దినపత్రిక లో మంగళవారం వచ్చిన శీర్షికలో అధికారుల నిర్లక్ష్యం వలనే నిధులు ఆలస్యం అనే కదనానికి జిల్లా అధికారుల స్పందించి సంబందించిన మండల అధికారులకు ఆదేశాలు ఇవ్వగా వారు మండల వ్యాప్తంగా పరిశీలన చేయాల్సిది కాని ఒక గ్రామంలో రెండు పాఠశాలలు మాత్రేమే తనిఖీ చేయడం ఏంటి,పాటశాలలో మోటార్ ఉన్న లేదని తప్పుడు నిర్ధారణ ఎలా చేస్తారు.తనిఖీ లు తూతూ మంత్రాంగా తనిఖీ లు చేసి.తప్పుడు నిర్ధారణ ఎలా చేస్తారు. పాఠశాల ప్రారంభంఐ ఐదు నెలలు గా విద్యార్థులకు నాల్లాలు (మంచి నీళ్లు )ఎలా వచ్చాయి. విద్యార్థులతో అసలు మాట్లాడారా, రాకుంటే ఎందుకు మీకు కంప్లేట్ ఇవ్వలేదు.అన్ని పాఠశాలలో విఓ అధ్యక్షులు అప్పులు తెచ్చి అభివృద్ధి పనులు చేస్తే ఒక గ్రామమే సందర్శించడం ఆంతర్యం ఏమిటి.

అధికారులను బిల్లు ఎప్పుడు వస్తాయి అని అడగ గా అదిగో వస్తాయి. ఇదిగో వస్తాయి అని కాలం జరిపారు. అన్ని పాఠశాల సందర్శించల్సిన ఎంఈఓ కేవలం పట్టుపట్టినట్టు ఒక గ్రామంలో రెండు పాఠశాలలు పరిశీలించండం ఏమిటి. వాస్తవం ఐన పని గుర్తించకుండా ఇంకా పూర్తి కాలేదని ఎలా నిర్ధారణ చేస్తరు. పాఠశాలలో ఉన్న మోటార్ ఎందుకు పరిశీలించలేదు ఇప్పటికైనా సంబందించిన జిల్లా అధికారులు అమ్మ ఆదర్శ కమిటీ నిధులు వెంటనే మంజూరు చేయాలని జిల్లా అధికారులను వేడుకున్నారు.

# స్మశాన వాటిక వద్ద బోర్ ప్రారంభోత్సవం



**ఎమ్మెల్యే నాగరాజుకు కృతజ్ఞతలు**

**తెలిపిన ఎన్టీఆర్ నగర్ ప్రజలు**

వరంగల్, నవంబర్ 01 , మేజర్ న్యూస్ 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ లోని స్మశాన వాటిక వద్ద గురువారం హ్యాండ్ పంపు (బోర్) ఫిట్టింగ్ చేశారు. ఎన్టీఆర్ నగర్ లోని స్మశాన వాటిక వద్ద నీటి సౌకర్యం లేకపోవడంతో ఎవరైనా చనిపోతే దహన సంస్కరణల అనంతరం ప్రజలు పడుతున్న ఇబ్బందులను స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, పీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర మాజీ కోఆర్డినేటర్ అడప మహేష్ కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ నగర్ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్ లు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నాగరాజు ఎన్టీఆర్ నగర్ స్మశాన వాటికకు బోర్ మంజూరు చేయించారు. కాగా స్మశానవాటిక వద్ద నీరు లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని బోరు వేయించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ నగర్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పిట్ట నగేష్, కోశాధికారి ఆర్మూర్ కుమార్, అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షులు కొత్తపెల్లి యాదగిరి స్థానిక కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బొల్లం రవి, ఓర్సు అంజయ్య కాంగ్రెస్ నాయకులు బుర్ర కుమార్, యూత్ నాయకుడు కొమ్ము శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# నేపాలి టిబెటన్ ఉలెన్ షట్టర్సు
# సూపర్ వస్త్ర మార్కెట్‌ను ప్రారంబించిన నాయిని రాజేందర్‌రెడ్డి



హనుమకొండ, నవంబర్ 01 ,మేజర్ న్యూస్,హనుమకొండలోని అశోక్ హొటల్ ఎదురుగా పాత మునిసిపాలిటీ గ్రౌండ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన నేపాలి టిబెటన్ స్వెటర్ మార్కెట్ ఎగ్జిబిషన్ ను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు.

ప్రతి యేటా శీతకాలం ప్రారంభ దశ నుండి మార్చి వరకు హన్మకొండ నగర ప్రజలకు నేపాల్ టిబెటన్ వారు నాణ్యమైన అన్ని రకాల చిన్న వారి నుండి పెద్దలకు ఉపయోగ పడే ఉలెన్ తో తయారు చేసిన వివిద రకాల దుస్తులను అతి తక్కువ ధరలకు అందించడం పట్ల ఎమ్మెల్యే నాయిని వారిని అభినందించారు. నేపాలి టిబెటన్ రిఫ్యూజ్ హన్మకొండ వారికి ఎల్లవేళలా ఏ సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తానని, ప్రభుత్వపరంగా , వ్యక్తిగతంగా పేదలైన నేపాలి టిబెటన్ శరణార్ధులకు సహాయం చేస్తానని తెలిపారు. వీరిని ప్రతి ఒక్కరు ఆదుకోవాలని ఈ శీతాకాల ఉలెన్ దుస్తులను ఏర్పాటు చేసిన టిబెటన్ మార్కెట్‌ను సందర్శణ చేసి హన్మకొండ ప్రజలు ఉపయోగించు కోవాలని పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. నేపాలి టిబెటన్ వులెన్ స్వెటర్ మార్కెట్ హన్మకొండ అసోసియేషన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే నాయిని ముఖ్య అతిథులుగా పాల్గొని, వారి సంప్రదాయ పద్దతిలో పూజ కార్యక్రమం నిర్వహించి, రిబ్బన్ కట్ చేసి ఎగ్జిబిషన్ ప్రారంభించారు. అనంతరము ప్రతి షాపును సందర్శించి వాటి తయారు నాణ్యతలను అడిగి తెలుసుకొని అభినందించారు. వారు చేసిన నేపాలి సాంప్రదాయ నృత్యం అందరిని ఆకట్టుకుంది. నేపాలి టిబెటన్ సంఘ హన్మకొండ అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరము 6 నెలలు వారు హన్మకొండ ఉలెన్ తో తయారైనా షట్టర్సు, బెడ్‌షీట్సు, వివిద రకాల దుస్తుల వస్త్ర వ్యాపారము శీతాకాల వరకు చేసుకొని తిరిగి మరల వారి వారి గ్రామాలకు వెళ్లి వ్యవసాయము చేసుకుంటారని ఇలాంటి వారికి మున్సిపాలిటీ కార్పోరేషన్ , పోలీసులు, ప్రజలందరు సహకరించాలని కోరారు. సమావేశంలో యన్.ఆర్.ఐ పింగల్ భగవాన్‌రెడ్డి,డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు టి మనోహర్‌రావు, పి.రాహుల్‌రెడ్డి, యస్.ప్రణీత్‌కుమార్ , వి.సతీష్, నెహ్రూ.కె.వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

**దేవదాయ శాఖ వరంగల్ జోనల్ డిప్యూటీ**

**కమిషనర్ టి. శ్రీకాంత్ రావు**

**బుగులోని గుట్టల పరిశీలన**

**గండ దీపం నుండి స్వామివారి కొండకు రూట్ మ్యాప్**



రేగొండ, నవంబర్ 01(మేజర్ న్యూస్ సూర్య): కార్తీక పౌర్ణమి సందర్భంగా బుగులోని జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తామనిదేవదాయ శాఖ వరంగల్ జోనల్ డిప్యూటీ కమిషనర్ టి. శ్రీకాంత్ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని తిరుమలగిరి శివారు కొండపై ఉన్న గండ దీపం నుండి స్వామివారి నిలిచిన కొండ వరకు దారిని పరిశీలించారు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆదేశాలతో బుగులోని జాతర పనులు ఉత్సవ కమిటీ చైర్మన్ రోంటల వెంకటస్వామి తో కలిసి కమిషనర్ పరిశీలించారు. జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు రాకుండా అన్ని ఏర్పాట్లు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. త్వరలోనే రూట్ మ్యాప్ ను తయారు చేస్తామని అన్నారు. గండ దీపం నుండి స్వామివారి కొండపైకి మ్యాప్ అమలయ్యేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ డీ ఈ చిమ్మని రమేష్ బాబు, వరంగల్ అసిస్టెంట్ కమిషనర్ ఆర్.సునీత, డైరెక్టర్లు కుర్మాచాలం వెంకటేశ్వర్లు, సుంకూ జితేందర్, తిరుమలగిరి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మల విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్ననాటి జ్ఞాపకాలు మరువలేనివి



పర్వతగిరి ( నవంబర్ 1 )సూర్యా న్యూస్ : పర్వతగిరి మండలంలోని పర్వతాల శివాలయం ఆవరణలో విశ్వభారతి హై స్కూల్ విద్యార్థులు 1993 94 బ్యాచ్ విద్యార్థులు సామూహిక అర్చనను నిర్వహించారు. ఈ సందర్భంగా 30 సంవత్సరాల క్రితం చిన్ననాటి స్నేహితులతో ముచ్చటించారు. పాత జ్ఞాపకాలను గుర్తు చేసి మురిసిపోయారు. తమకు విద్యాభ్యాసం నేర్పించిన ఉపాధ్యాయుడు సముద్రాల మల్లికార్జున్ శాలువా తో సత్కరించారు. నేటి సమాజంలో ఎలాంటి వ్యక్తులు ఉన్నప్పటికీ చిన్ననాటి మిత్రులే మిన్న అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మట్టపల్లి భాస్కరరావు వసంతపు చెంచు రామారావు కొల్లూరి మాధవరావు చిత్రాల వేణుగోపాల్ చింత నెక్కొండ గ్రామానికి చెందిన కోటి మరియు కుమార్ కాపుల కనపర్తి పల్లె రాజు బాసాని మనోహర్ బాసాని అశోక్ పెరిక వేడు గ్రామానికి చెందిన వెంకటరమణ మల్లేశం మరియు చౌటపల్లికి చెందిన కవిత శ్రీలత శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పునర్ నిర్మించబడిన నూతన విశ్రాంతి భవనాన్ని ప్రారంభించిన ఎస్పీ డా.శబరీష్

ములుగు, సూర్య ప్రతినిధి నవంబర్ 1 (మేజర్ న్యూస్): ములుగు జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణంలో జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ పునర్ నిర్మించబడిన నూతన విశ్రాంతి భవనాన్ని జిల్లా అధికారులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. జిల్లా పోలీస్ అధికారులకు ఇతర జిల్లాల నుండి వచ్చు అధికారులకు సరిపడ విశ్రాంతి గదులు లేనందున ముఖ్యంగా మేడారం జాతర, ఇతర ముఖ్య సమావేశాల సమయంలో అధికారులకు సరియైన వసతులు లేక ఇబ్బందులకు గురవుతున్నారున్న విషయాన్ని గమనించిన జిల్లా ఎస్పీ సరిపడు వసతులతో విశ్రాంతి గదులను నిర్మించేలా పోలీస్ అధికారిని నియమించి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ భవన నిర్మాణాన్ని పూర్తి చేయడం జరిగినది. ఈ





ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ విచ్చేసి జిల్లా పోలీస్ అధికారులతో కలిసి శాస్త్రోత్కంగా పూజలు నిర్వహించి విశ్రాంతి భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సదానందం, డిసిఆర్బి డీఎస్పీ రాములు, సీఐ ములుగు శంకర్, పస్రా సిఐ గద్ద రవీందర్, ఏటూరునాగారం సిఐ అనుముల శ్రీనివాస్, రిజరవ్డ్ ఇన్స్పెక్టర్ సంతోష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ అడ్మిన్ వెంకటనారాయణ, ఎస్సై ములుగు వెంకటేశ్వర్లు, ఎస్సై పస్రా కమలాకర్, తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్, మంగపేట ఎస్సై టివిఆర్ సూరి, ఇతర ఆర్ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

## చీకటిని పారదోలే వెలుగుల పండుగ దీపావళి

**చిన్నారులతో కలిసి దీపావళి వేడుకలు**

**జరుపుకున్న వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య**



గీసుగొండ నవంబర్ 1 మేజర్ న్యూస్ (సూర్య) : చీకటిని పారదోలే వెలుగుల పండుగ దీపావళి అని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు.శుక్రవారం బాల సముద్రం, మల్లి కాంబ మనో వికాస కేంద్రంలో మానసిక దివ్యంగా చిన్నారులతో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య దీపావళి వేడుకలు జరుపుకున్నారు.చిన్నారులతో కలసి క్రాకర్స్ కాలుస్తూ వారికి జాగ్రత్తలు చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ చిన్నారులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీగా ఎంత బిజీగా ఉన్నపటికీ ప్రతి పండగను చిన్నారులతో కలసి జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉంటుందని అన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా, చీకటిని పారదోలే వెలుగుల పండుగ దీపావళి అన్నారు. ఈ దీపావళి చిన్నారుల జీవితాల్లో వెలుగులు నింపాలని ఎంపీ ఆకాంక్షించారు. అనంతరం చిన్నారులను ఆప్యాయంగా పలకరించి, వారితో సరదాగా ముచ్చటించారు. అనంతరం చిన్నారులకు ఎంపీ స్వయంగా స్వీట్స్ తినిపించి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవి, మల్లికాంబ మనోవికాస కేంద్ర ఫౌండర్ రామలీల, మరియు కళ్యాణ్, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.



## మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ...!

**సిసి రోడ్డు పై నుండి వృధాగా పోతున్న తాగునీరు**

**పట్టించుకోని సంబంధిత అధికారులు**



చెన్నారావుపేట నవంబర్ 1 (సూర్య మేజర్ న్యూస్): మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజికి గురి కావడంతో తాగునీరు సిసి రోడ్డు పై నుండి వృధాగా పోతున్న సంఘటన మండలంలోని కోనాపురం గ్రామంలో శుక్రవారం వెలుగులోకి వచ్చింది. గ్రామంలోని గ్రామపంచాయతీకి సమీపంలో బొడ్రాయి ఆవరణలో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజికి గురైంది. దీంతో తాగునీరు సిసి రోడ్డు రోడ్డు పై నుండి వృధాగా పోతుంది. పలుమార్లు గ్రామపంచాయతీ కార్యదర్శికి తెలిపినా పట్టించుకోనట్లుగా వ్యవహరిస్తున్నాడని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత మిషన్ భగీరథ ఉన్నతాధికారులు స్పందించి లీకేజీకి గురైన మిషన్ భగీరథ పైప్ లైన్ కు మరమ్మతులు చేపట్టి తాగునీరు వృధాగా పోకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## బ్యాంక్ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి




చిట్యాల నవంబర్ 1 మేజర్ న్యూస్: వరంగల్ సహకార బ్యాంకు లిమిటెడ్ ( డిసిసి) బ్యాంక్ సేవలను రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక బ్యాంక్ మేనేజర్ ఎ శ్రీవాణి అన్నారు. శుక్రవారం మండలంలోని చింతకుంట రామయ్య పల్లి లో డిసిసి బ్యాంకు సేవలపై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ శ్రీవాణి మాట్లాడుతూ రైతులకు బ్యాంక్ అందిస్తున్న ఇన్సూరెన్స్, మార్ట్ గేజ్ లోన్స్, క్రాప్ లోన్స్, గోల్ లోన్ లను తక్కువ వడ్డీకి రుణాలు అందిస్తున్నట్లు ఆమె చెప్పారు. ఫికస్డ్ డిపాజిట్స్ పైన ఎక్కువ వడ్డీ రేట్లను డిసిసి బ్యాంక్ అందిస్తుందని, రైతులు బ్యాంకు సేవలు వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ పోషాల రాజేష్, సిబ్బంది, రమేష్, రైతులు పాల్గొన్నారు.

# వైభవంగా దీపావళి వేడుకలు

చిట్యాల, నవంబర్ 1 మేజర్ న్యూస్: మండలంలో పలు గ్రామాలలో అంగరంగ వైభవంగా దీపావళి పర్వదిన వేడుకలు ప్రజలు భక్తి శ్రద్ధలతో శుక్రవారం జరుపుకున్నారు. ఉమ్మడి కుటుంబంలో దీపాలు వేడుకలను జరుపుకున్నవారు ఈ సంవత్సరం కొత్తగా నోముజు పంచుకొని వారు



లక్ష్మీదేవి దేవతలను వేద పండితుల మంత్రోచ్ఛారణ నడుమ ఏర్పాటు చేసుకున్నారు. తమ గృహాల్లో దీపాలు వెలిగించి లక్ష్మీదేవి పూజలు, కేదారేశ్వర ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీపావళి పండుగకు ప్రతి ఒక్కరు గృహాలను శుభ్రం చేసుకుని వివిధ రకాల పూల దండలు మామిడి తోరణాలు వివిధ అలంకరణలతో పూలమాలలు దీపాలతో అలంకరించుకున్నారు. దీపావళి వేడుకలను కుటుంబ సభ్యులతో కలిసి లక్ష్మీ పూజ కేదారేశ్వర వ్రతం నిర్వహించారు. దీపావళి, దీపాలు పండుగకు ప్రతి ఒక్కరు గృహాలను శుభ్రం చేసుకుని వివిధ అలంకరణలతో పూలమాలలు దీపాలతో





అలంకరించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి లక్ష్మీ పూజ కేదారేశ్వర పూజ నిర్వహించారు. చిన్న పెద్ద తేడా లేకుండా మహిళలు, పురుషులు బాన సంచాలు కాల్చి సంబరాలు జరుపు కున్నారు, హిందువులు అత్యంత పవిత్రంగా జరుపుకునే పండుగల్లో దీపావళి ఒకటి, దీపావళి అంటేనే వెలుగుల పండుగ అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని వారికి వెలుగులు నింపాలని ఆకాంక్షించే పండుగ. అనంతరం బెల్లం, నైవేద్య ప్రసాదం, మొక్కులు చెల్లించి, స్వీకరించారు. మండలంలో దీపావలి పండుగ వేడుకలు ఎంతో అంగరంగ వైభవంగా ప్రశాంతంగా జరిగాయి.

# రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

**సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ తో ధాన్యం కొనుగోలు**

**రైతులు పండించిన ప్రతీ గింజను**

**ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది**

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

వరంగల్ ప్రతినిధి నవంబర్1మేజర్ న్యూస్(సూర్య): రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు 500రూపాయల బోనస్ ప్రకటించిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి నాగరాజు తెలిపారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 64వ డివిజన్ పరిధిలోని టేకులగూడెం గ్రామంలో దర్గా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డిలు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సన్న వడ్లకు మార్కెట్ ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందిస్తున్నట్లు దీని కోసం 25వేల కోట్ల నిధులను సమాకూర్చినట్లు తెలిపారు.దొడ్డు రకం,సన్న రకం వడ్లను వేరు వేరుగా కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ధాన్యం అమ్మిన రైతులకు రెండు,మూడు రోజులలో డబ్బులు జమ చేసేలా ఏర్పాట్లు చేయాలని అధికారులకు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9నెలలలోనే 18వేల కోట్ల రుణాలు మాఫీ చేసినట్లు,మరో 3,4 నెలలలో మరో



12వేల కోట్ల రుణాలు మాఫీ చేయనున్నట్లు తెలిపారు.43లక్షల మంది రైతులకు 31వేల కోట్ల రుణాలను మాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. అర్హులైన రైతులందరికి రుణ మాఫీ జరుగుతుందని,ఎవరూ అధైర్యపడవద్దని అన్నారు.. నియోజకవర్గం లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళ ఐ.కే.పీలు,పాక్స్ వార్ల అధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను కేటాయించినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే నా దృష్టికి తీసుకురావాలని అన్నారు. హలో యువర్ ఎమ్మెల్యే 8096107107 కి కాల్ చేసి మీ సమస్యలను పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహ రెడ్డి, పాక్స్ చైర్మన్ వనం రెడ్డి, సొసైటీ డైరెక్టర్స్,మెట్టుగుట్ట చైర్మన్ పైడిపాల రఘుచందర్, కాజీపేట మండల అధ్యక్షుడు సారంపల్లి శ్రీనివాస్, మండల మహిళా అధ్యక్షురాలు నీలం రజినీ, మండల కిసాన్ అధ్యక్షుడు నీలం వేణు, డివిజన్ అధ్యక్షుడు కుర్ల మోహన్, గ్రామ పార్టీ అధ్యక్షుడు శివరాజ్,వ్యవసాయ శాఖ అధికారులు,ఎమ్మార్వో, రైతులు హమాలీలు తదితరులు పాల్గొన్నారు.



## దీపావళి వేడుకల్లో డిసిసి అధ్యక్షులు





ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 1 (మేజర్ న్యూస్): దీపావళి పర్వదినాన్ని ములుగు డిసిసి అధ్యక్షులు పైడాకుల అశోక్ కుటుంబ సమేతంగా నిర్వహించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి బాణసంచా కాలుస్తూ పండుగ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి చిన్నంగా జరుపుకునే ఈ దీపావళి పండుగ జిల్లావ్యాప్తంగా అందరి ఇళ్లలో సంతోషాలు నింపాలని, ఆనందాలు పంచాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## బైకు అదుపుతప్పి తీవ్ర గాయాలు



తాడ్వాయి నవంబర్ 01మేజర్ న్యూస్ సూర్య: బైకు అదుపు తప్పి భార్యా,భర్త, పిల్లలకు తీవ్ర గాయా లయ్యాయి ఈ సంఘటన మండలంలోని మేడారం శివరాం సాగర్ చెరువు ప్రాంతంలో శుక్రవారం చోటుచేసుకుంది. తెలిపిన వివరాల ప్రకారం ములుగు జిల్లా తాడ్వాయి మండలం కామారం(పిటి) గ్రామానికి చెందిన కొర్నెబెల్లి నరేందర్(అటవీ శాఖలో కాంట్రాక్టు ఉద్యోగి), అతని భార్య పిల్లలతో, ఇదే(తాడ్వాయి)మండలం బయ్యక్కపేట్ గ్రామానికి చెందిన చందా లక్ష్మీనారాయణ నే (బావమరిది) బంధువు ఇటీవల మృతి చెందాడు. శుక్రవారం బరువులు ఉండడంతో ఈ కార్యక్రమానికి వెళ్లి,తిరిగి వస్తున్న క్రమంలో మేడారం సమీపంలోని శివరాంసాగర్ చెరువు మూలమలుపు వద్ద బైక్ అదుపుతప్పి పడిపోయింది.దీంతో కొర్నెబెల్లి నరేందర్,అతని భార్య పిల్లలు తీవ్ర గాయాల పాలయ్యారు. 108 ద్వారా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధమ చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం వరంగల్ పట్టణానికి తరలించారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.